నవతెలంగాణ
మహబూబ్‌నగర్
1
గురువారం 20 జూలై 2023



విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్ను పెన్సిల్లు పంపిణీ

నవతెలంగాణ- రాజాపూర్

ఈ రోజు రాజాపూర్ మండల కేంద్రంలోని బీబీనగర్ గ్రామ ప్రాథమిక పాఠశాల లో విద్యార్థిని విద్యార్థులకు రాజాపూర్ మండల బీఆర్ఎస్ పార్టీ యువత విభాగం ప్రధాన కార్యదర్శి విజయ్ రాథోడ్ గారు నోటుబుక్కులు పెన్నులు పెన్సిళ్ల పంపిణీ చేశారు. విద్యార్థులు కూడా మంచిగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని విజయ్ రాథోడ్ ఆకాంక్షించారు..ఇంకా ఏ విషయంలో అయినా తన వంతు సహాయ సహకారం స్కూల్ కి ఎల్లప్పుడూ ఉంటుందని ప్రధానో పాధ్యాయులు రమాదేవికి మాట ఇచ్చారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రమాదేవి, గ్రామ సెక్రెటరీ పాండు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు బాలు నాయక్,రమేష్ తదితరులు పాల్గొన్నారు.



ముసురు..తగ్గేదేలె

- కాల్వ పారదు.. చెరువు నిండదు
- పనులు సాగవు కూళ్లకు పోము
- పాలమూరుకు ముసురు
- ఆరుతడి పంటలకు ఊరట
- పత్తి మొక్కజొన్నలకు లాభం
- అల్పపీడన ప్రభావం అంతంత మాత్రమే
- జూరాలకు ఎగువ ప్రాంతం నుంచి రాని వరద
- ఆందోళనలో అన్నదాత



నవ తెలంగాణ-
మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి / బల్మూరు

ఉమ్మడి జిల్లాను ముసురు వర్షాలు కొంత ఊరట కలిగించినా ప్రధాన వరి పంటకు గడ్డు పరిస్థితులు నెలకొన్నాయి. మంగళవారం నుండి ఓ ముసురుతో కూడిన వర్షం కురుస్తోంది. జూన్ కంటే ముందే ఖరీఫ్ మొదలవక ముందే జిల్లాలో భారీ వర్షాలు కురిసాయి. బల్మూరు మండలంలో దాదాపుగా 36 వేల ఎకరాల సాగుకు గాను కేవలం ఇప్పటివరకు ఐదువేల ఎకరాలలో మాత్రమే ఖరీఫ్ సీజన్ సాగైనట్లు తెలిసింది. ఆకాశం వైపు మేఘాలను చూసి నిట్టూరుస్తున్నారు. సాయంకాలం మబ్బులు కమ్మి నాలుగు చినుకులు పడి ఆగిపోతుంది. ఒక దశలో వర్షాలు వస్తాయా రావా అన్న సందేహం రైతులు నెలకొంది. ఇప్పటికే వరి పంటకు అదును దాటిపోయింది. సోనామసూరి పంటను వేయొద్దని వ్యవసాయ అధికారులు చెబుతున్నారు. తక్కువ సమయంలో దిగుబడి వచ్చే హంస లాంటి పంటలను వేయాలని వ్యవసాయ అధికారులు సూచిస్తున్నారు. రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలు కొంత ఊరట కలిగిస్తున్నప్పటికీ వరదలు రాకపోవడంతో నిరాశ మిగిలిస్తుంది. నాగర్ కర్నూల్ జిల్లాలో ముసురు వల్ల ఆరుతడి పంటలకు మేలు జరిగే అవకాశాలు ఉన్నాయి. ఈ జిల్లాలో అత్యధికంగా కల్వకుర్తిలో 20 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయింది. అత్యల్పంగా చారకొండలో 8 మిల్లీమీటర్ల వర్షపాతం కురిసింది. నాగర్ కర్నూల్ జిల్లాలో సదాసరి 12 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయింది. వనపర్తి -10, గద్వాలల 8, మహబూబ్‌నగర్- 11, నారాయణపేటలో 10 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైనట్లు సమాచారం.బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ఉధతంగా మారి పాలమూరుకు దాని ప్రభావం పడితే చెరువులు కుంటలు నిండుతాయి. ముసురు ఇంతటితోనే ఆగిపోతే ఆరుతడి పంటలకే పరిమితం కావలసి వస్తుంది.



రిజర్వాయర్లకు నీరు కరువు

కర్ణాటక మహారాష్ట్ర ఎగువ ప్రాంతాలలో వర్షాలు లేక వరదలు రావడం లేదు. ఖరీఫ్ మొదలై రెండు నెలలు కావస్తున్న శ్రీశైలం జూరాల రిజర్వాయర్లకు సుక్క నీరు రాలేదు. ఈ రిజర్వాయర్ల మీద ఆధారపడిన కల్వకుర్తి బీమా నెట్టెంపాడు కోయిల్ సాగర్ రిజర్వాయర్లు వెలవెలబోతున్నాయి. మరో 15 రోజుల్లో వరదలు రాకపోతే వరి పంటకు అదును ముగిసినట్లే. వ్యవసాయ అధికారులు స్పందించి వర్షాభావ పరిస్థితుల్లో ఎటువంటి పంటలను సాగు చేయాలో రైతులకు సూచించాలని పలు రైతు సంఘాలు కోరుతున్నారు.

' కాలమంతా పోయినంక ముసురువాలలే వస్తయి.. ఇత్తనాలు ఏయలేం పంట కండ్ల చూడలేం.. ఇది ఇంతే ముసురువానలు పట్టిన యంటే ఇడుసుడే ఉండదు.. తుఫాను ఏమో..? అదైతే గిట్ల కుంట సెర్లకు ఇన్ని నీళ్లొస్తయ్.. గంతే గాని ఈసారి పంటలు గింతే సంగతులు. గట్టిగా వానలు కురిసి భూమి నీళ్లు ఇంకితే బోర్ల కాడనో.. సెర్లకు ఇన్ని నీళ్లొస్తె చెరువు కింద యాసంగో ఇగ గదే దిక్కు.. ' అంటూ ఖరీఫ్ సీజన్ అనుకూలించకపోవడంతో గ్రామాల్లోని రైతులు పలు రకాలుగా చర్చించుకుంటున్నారు.రెండు రోజులుగా ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో ముసురు వర్షాలు కురుస్తున్నాయి. పత్తి తర్వాత అధికంగా సాగు చేసే వరి పంటకు గడ్డు పరిస్థితులు నెలకొన్నాయి. కృష్ణ తుంగభద్ర భీమా నదులకు సుక్క నీరు రాలేదు. దీంతో రిజర్వాయర్లు వెలవెలబోతున్నాయి. శ్రీశైలం పరిధిలో ఉండే కేఎల్ఐ జూరాల ఆయకట్టు ప్రశ్నార్థకంగా మారింది. అల్ప పీడన ప్రభావం మరింత పెరిగితే నదుల్లోకి నీళ్లు వచ్చే అవకాశాలు ఉన్నాయి.

చిరుధాన్యాలపై రైతుల ఆసక్తి

జిల్లాలో చిరుధాన్యాల సాగు పట్ల రైతులు ఆసక్తి కనబరుస్తున్నారు. రాగులు జొన్నలు శనిగలు కందులు వులువలు పెసర్లు సాగు చేయడానికి రైతులు సిద్ధమవుతున్నారు. నారాయణపేట గద్వాల వనపర్తి పరిధిలో చిరుధాన్యాలను అధికంగా సాగు చేస్తారు. వ్యవసాయ అధికారులు చిరుధాన్యాల సాగు దిశగా ప్రయత్నం చేయాలని పలువురు రైతులు కోరుతున్నారు.

' అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం '

నవ తెలంగాణ -మిడ్జిల్

అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వం లక్ష్యమని అనగారిన వర్గాల ప్రజల అందరికీ సంక్షేమ పథకాలు అందించడమే ముఖ్యమంత్రి కేసీఆర్ ఎంతో కృషి చేస్తున్నారని ఎంపీపీ బరిగల సుదర్శన్, జెడ్పీటీసీ శశిరేఖ బాలు అన్నారు.బుధవారం మండల కేంద్రం లో పశు వైద్య కేంద్రంలో తెలంగాణ ప్రభుత్వం ద్వారా మంజూరు అయిన గొర్రెలను మిడ్జిల్ సర్పంచి రాధిక వెంక రెడ్డి తో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ గ్రామాల్లో ఉన్న నిరుపేద కురుమయాదవ సోదరులకు అండగా ఉండాలనే ఉద్దేశంతో వారికి గొర్రెలుపంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ముఖ్యమంత్రి కెసిఆర్ అన్నికులాల్లో ఉన్నపేద ప్రజలను అదుకునే లక్ష్యంతో ముందుకు సాగుతున్నారు అని తెలిపారు. రానున్న రోజుల్లో అర్హులైన పేదలందరికీ మరిన్ని సంక్షేమ పథకాలు అందజేయనున్నారు అని అన్నారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ ల సంఘం అధ్యక్షుడు జంగారెడ్డి, వెటర్నరీ డాక్టర్ శ్రావణి వార్డు సభ్యులు గోపాల్ ముదిరాజ్, నాయకులు శంకర్, సత్యనారాయణ,సురేష్,బాలయ్య,కృష్ణ,అంజి,శంకర్, చిరంజీవి పాల్గొన్నారు.

స్కూల్ స్వీపర్లకు న్యాయం చేయండి



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

ప్రభుత్వ పాఠశాలలలో పనిచేస్తున్న స్కూల్స్ వేతనం 27000 ఇవ్వాలని డిమాండ్ చేస్తూ రిలే నిరాహార దీక్షలు చేస్తున్న వారికి న్యాయం చేయాలని స్కూల్ స్వీపర్ల జిల్లా గౌరవ అధ్యక్షులు విజయకుమార్ కోరారు. బుధవారం టీటీడీ కళ్యాణ మండపం ముందు జరుగుతున్న రిలే నిరాహార దీక్షలు 24వ రోజుకు చేరినట్లు వారు ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేస్తున్న ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోవటం లేదని ప్రభుత్వాన్ని విమర్శించారు. స్కూల్ సూపర్ ల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని ఆయన కోరారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని చట్టాలు చట్టాలు చెబుతున్న అమలు చేయడం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 1623, 4000 రూపాయలు ఇస్తూ స్కూల్ స్వీపర్లతో వెట్టి చాకిరి చేస్తున్నారని ఆయన అన్నారు ఉమ్మడి రాష్ట్రంలో జరిగిన అన్యాయమే తెలంగాణలో జరుగుతుందన్నారు. స్కూల్ స్వీపర్లు చేస్తున్న న్యాయమైన పోరాటానికి అన్ని రంగాలు సంఘాలు దశలవారయ్య మద్దతు తెలుపుతున్న రాష్ట్ర ప్రభుత్వానికి వారు విమర్శించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ స్వీపర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి ఘటన మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షులు చెంద్రాయుడు, వనపర్తి జిల్లా బాలగౌడ్, బాలరాజు, జయమ్మ, వెంకటమ్మ వెంకటయ్య, సుశీల, నాగరత్నం, కృష్ణయ్య, నరసింహ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

జనంపల్లి అనిరుధ్ రెడ్డి ని అరెస్టు చేయాలి

నవ తెలంగాణ -మహబూబ్ నగర్

జిల్లా కలెక్టర్ రవి నాయక్ పై అసభ్యకరంగా మాట్లాడిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు జన్నంపల్లి అనిరుద్ రెడ్డిని అరెస్టు చేయాలని ఎల్ హెచ్ పి ఎస్, జి వి ఎస్ సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం తెలంగాణ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ నాయకుడి జనంపల్లి అనిల్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బాలానగర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ సభలో భాగంగా జనంపల్లి అనిరుద్ రెడ్డి మాట్లాడుతూ గిరిజన జాతి ముద్దుబిడ్డ మహబూబ్ నగర్ మెజిస్ట్రేట్, జిల్లా కలెక్టర్ గౌ రవినాయక్ ఉద్దేశించి అసభ్యకర మాట్లాడడం గిరిజన సమాజాన్ని అవమానించడం అవుతుందని వారు అన్నారు. జనంపల్లి అనిరుద్ రెడ్డి పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేశారు. తక్షణమే జనంపల్లి అనిరుద్ రెడ్డి కలెక్టర్ క్షమాపణ చెప్పాలని, పలువురు డిమాండ్ చేశారు. ఆయన తక్షణమే కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్ చెయ్యాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర కార్యదర్శి విస్లావత్ చందర్ నాయక్, జిల్లా అధ్యక్షులు కేతావత్ శంకర్ నాయక్, జిల్లా గిరిజన విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు రవీందర్ నాయక్, జిల్లా కార్యదర్శి భగవాన్ నాయక్, మండల అధ్యక్షులు .రాజు నాయక్, సేవాలాల్ ఉత్సవ కమిటీ మాజీ అధ్యక్షులు కేతావత్ నరసింహ నాయక్, కార్యవర్గ సభ్యులు రాజు నాయక్,తరుణ్ నాయక్,లింబ్యా నాయక్, లక్ష్మణ్ నాయక్, తులసి రామ్ నాయక్, జాన్యనాయక్, తదితరులు పాల్గొన్నారు.



అంత్యక్రియలకు ఎమ్మెల్యే ఆర్థిక సహాయం

మిడ్జిల్ : మండల కేంద్రానికి చెందిన బరిగెల బాలస్వామి అనారోగ్యంతో మరణించిన విషయం స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న జడ్చర్ల ఎమ్మెల్యే డాక్టర్ సి.లక్ష్మారెడ్డి. బాలస్వామి అంత్యక్రియల ఖర్చుల కోసం 5 వేలు, గ్రామ సర్పంచ్ రాధిక వెంకట్ రెడ్డి 5 వేలను కుటుంబ సభ్యులకు అందజేసినట్లు ఎంపీపీ బరిగెల సుదర్శన్ తెలిపారు. ఆపదలో ఉన్నప్పుడు పేదలకు అండగా నిలవడమే బీఆర్ఎస్ కార్యకర్తలు లక్ష్మి తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాధిక వెంకట్ రెడ్డి ,ఉప సర్పంచ్ పద్మ మల్లయ్య, వార్డు సభ్యులు గోపాల్ ముదిరాజ్, కావాలి ఆంజనేయులు,దానయ్య,ఉషయ్య సురేష్,తదితరులు పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



కల్వకుర్తి : గ్రామపంచాయతీ కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వాలని కోరుతూ గత 14 రోజులుగా గ్రామపంచాయతీ కార్మికులు సమ్మె చేస్తున్న నేపథ్యంలో బుధవారం కల్వకుర్తి పట్టణంలో సీఐటీయూ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ కార్మికులు స్థానిక ఎంపీడీవో అంజనేయులుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆంజ నేయులు మాట్లాడుతూ 14 రోజులుగా పంచాయతీ కార్మికులు సమ్మె చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వము గాని, అధికారులు కానీ పట్టించుకోకపోవడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. గ్రామపంచాయతీ కార్మికులకు కనీస వేతన చట్టం అమలు చేయాలన్నారు.మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే గ్రామపంచాయతీ కార్మికులను చర్చలకు పిలిచి వారి సమస్యలను పరిష్కరించాలని లేనిపక్షంలో సమ్మెను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో స్థానిక గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు, ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

నేడు కలెక్టరేట్ ముందు పెన్షనర్ల ధర్నా

మహబూబ్ నగర్ : పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలని నేడు కలెక్టర్ కార్యాలయం ముందు జరుగు ధర్నాను తెలంగాణ ఆల్ పెన్షనర్స్ మరియు రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రాందాస్, కిష్టయ్య ఒక ప్రకటనలో తెలిపారు. అపరిష్కృతంగా ఉన్న పెన్షనర్ల పెండింగ్ బిల్లులు, హెల్త్ కార్డులు, వెల్నెస్ సెంటర్ కు సంబంధించిన సమస్యలు, మరియు సీపీఎస్ విధానం రద్దు చేసి పాత పెన్షన్ విధానం కొనసాగించాలనే తదితర 14 డిమాండ్ ల సాధనకై ఈ ఆందోళనలు చేపట్టామని తెలిపారు. రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో దశలవారి పోరాట కార్యక్రమంలో భాగంగా రెండవ దశ పోరాటం 2023 జూలై ,గురువారం మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ఉదయం 11 గంటల నుండి ధర్నా కార్యక్రమం ఉంటుందన్నారు. తదనంతరం కలెక్టర్ గారికి సమస్యల మెమొరాండం సమర్పించే కార్యక్రమం ఉంటుందన్నారు. సభ్యులు, పెన్షనర్లు ధర్నా కార్యక్రమానికి అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని కోరారు.

మాస్టర్ చదివే అభ్యర్థులకు 21న స్పాట్ అడ్మిషన్





మహబూబ్ నగర్ : ఇంటర్, డిగ్రీ బీటెక్ పూర్తి చేసుకున్న వారు డిగ్రీ మరియు మాస్టర్ చదువుల కోసం బ్లూ రిబ్బన్ ఓవర్సీస్ ఎడ్యుకేషన్ కన్సల్టెన్సీ ఆధ్వర్యంలో ఈ నెల 21వ తేదీన స్పాట్ అడ్మిషన్ నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు లుర్ధ్ రెడ్డి,శ్రీనివాసరావు తెలిపారు. బుధవారం నవ తెలంగాణతో మాట్లాడుతూ మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో బ్లూ రిబ్బన్ ఓవర్సీస్ ఎడ్యుకేషన్ కన్సల్టెన్సీ తరపున ఇంటర్, డిగ్రీ , బీటెక్ పూర్తి చేసుకున్న విద్యార్థిని విద్యార్థులకు ఫ్రాన్స్ దేశంలో డిగ్రీ, మాస్టర్స్ చేయడానికి పార్ట్ టైమ్ ఉద్యోగ అవకాశాలతో స్పాట్ అడ్మిషన్ నిర్వహిస్తున్నామని తెలిపారు. అవకాశాన్ని ఆసక్తి గల విద్యార్థులు పట్టణంలో జీఎల్ టవర్స్ మెట్టుగడ్డ లో మా ఆఫీసు ఫ్రాన్స్ యూనివర్సిటీ వారిచే స్పాట్ అడ్మిషన్స్ జరుపుతున్నామని తెలిపారు. ఫ్రాన్స్ లో మాస్టర్స్ పూర్తి చేసుకున్న వారికి ఐదు సంవత్సరాల వర్క్ వీసా పొందుతారు అని అన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థిని విద్యార్థులు ఉపయోగించుకొనీ వారి భవిష్యత్తుకు బంగారు బాట వేసుకోవాలనీ, కోరారు. తల్లిదండ్రులు కూడా పిల్లల పట్ల వారి భవిష్యత్తు పట్ల మంచి నిర్ణయం తీసుకొని వారు జీవితంలో ఎదగడానికి అవకాశాన్ని వినియోగించుకోవాలని సంస్థ నిర్వాహకులు కోరారు.

'ఉపాధ్యాయ బదిలీలను చేపట్టాలి'





నవతెలంగాణ- మిడ్జిల్

ఉపాధ్యాయుల ప్రమోషన్లను వెంటనే ప్రభుత్వం చేపట్టాలని ఉపాధ్యాయ బదిలీలను చేయాలని టీఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్షులు ఆర్ నర్సింలు, కార్యదర్శి కార్యదర్శి వెంకటయ్య, ప్రభుత్వాన్ని కోరారు. టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు బుధవారం మండల కేంద్రంలోని జిల్లా ఉన్నత పాఠశాలలో హెచ్ఎం రవికుమార్ జెండా ఊపి బైక్ ర్యాలీని ప్రారంభించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని ప్రభుత్వం కొనసాగించాలని డిమాండ్ చేశారు. పిఆర్సి కమిటీని నియమించి అయ్యారని ప్రకటించాలని కోరారు. ప్రతినెల 1వ తేదీన వేతనాలు చెల్లించాలని, పెండింగ్లో ఉన్న అన్ని రకాల బిల్స్ తక్షణమే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో , గోవర్ధన్, %u% శ్రీనివాసులు, తిరుపతయ్య,నర్సింలు, కృష్ణయ్య, రవిశంకర్, హర్యానాయక్, శ్రీశైలం , పరుశరాములు,అనురాధ, ప్రభావతి మండల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మహమ్మదాబాద్ :యుపీఎస్ పిలుపుమేరకు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని, ఓపిఎస్ ను పునరుద్ధరించాలని. బుధవారం మహమ్మదాబాద్, గండీడ్,హన్వాడ మండలాల టీఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మండలాల అధ్యక్షులు మాట్లాడుతూ. ఎన్ఈపి 2020లో అశాస్త్రీయమైన అంశాలను తొలగించాలిని, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఉపాధ్యాయ పదోన్నతులు,బదిలీలు వెంటనే చేపట్టాలని కోరారు. నూతన పిఆర్సి కమిషన్ వేసి జులై 1వ తారీకు నుంచి అయ్యార్ ప్రకటించాలని, ఆదాయ పన్ను కూడా మినహాయింపు పరిమితి 8 లక్షలకు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మహమ్మదాబాద్ మండల అధ్యక్షులు ఎస్ వెంకటయ్య,గండిడ్ మండల అధ్యక్షుడు శ్రీనివాసులు, హన్వాడ మండల అధ్యక్షుడు కిష్టా నాయక్, ప్రధాన కార్యదర్శిలు సాయన్న, సంపత్ కుమార్, కార్యవర్గ సభ్యులు వేణుగోపాల్వర్మ, శివకుమార్, సురేష్, శంకర్, లాలయ్య, కరుణాకర్ రెడ్డి,రాములు, వెంకటేష్ పాల్గొన్నారు.

కొనసాగుతున్న జీపీ సమ్మె

నవతెలంగాణ- పెద్దకొత్తపల్లి

మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ కార్మికులు నిరవధిక సమ్మె 14వ రోజుకు చేరుకున్నది. అందలో భాగంగా బుధవారం మండల గ్రామపంచాయతీ కార్మికులు సమ్మె శిబిరం నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి తమ సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లాలని తహసీల్దార్ శ్రీనివాసుకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు బాలస్వామి, కార్యదర్శి చంద్రయ్య, ఉపాధ్యక్షుడు సిద్దయ్య, గ్రామపంచాయతీ కార్మికులు రవి ,రాఘవేందర్ ,కె రాము ,ఎల్లమ్మ, చెన్నమ్మ ,గౌరమ్మ ,బాలమ్మ , జలాల రేణుక, రాంబాబు గౌడ్, వాటర్ మల్లయ్య మదిలేటి తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలను ఎంఈఓ తనిఖీ

కృష్ణ : మండలంలోని ప్రభుత్వ పాఠశాలను మండల ఎంఈఓ ఎం వెంకటయ్య ఆకస్మికంగా తనిఖీలు చేశారు. బుధవారం మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కృష్ణ, ప్రాథమికోన్నత పాఠశాల తంగడిగి పాఠశాలలను ఆయన సందర్శించి తనిఖీలు నిర్వహించారు, మధ్యాహ్న భోజనం నాణ్యతను పరిశీలించారు పిల్లలతో మాట్లాడుతూ పాఠ్యాంశాల గురించి పిల్లలను అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి నాణ్యమైన రుచికరమైన భోజనాలతోపాటు నాణ్యమైన విద్యను కూడా అందించాలని తెలిపారు. ఈ సందర్భంగా క్లస్టర్ హెచ్ఎం నిజముద్దీన్, ఉపాధ్యాయులు ఉన్నారు.

గోవా మద్యం పట్టివేత

కృష్ణ : తెలంగాణ రాష్ట్ర సరిహద్దులోని కృష్ణ చెక్ పోస్ట్ వద్ద గోవా మద్యం పట్టుకున్నట్లు ఎక్సైజ్ సిఐ కవిత తెలిపారు. బుధవారం వాహనాలు తనిఖీ చేస్తుండగా గోవా నుంచి హైదరాబాద్ కు ప్రైవేటు బస్సులో మద్యం తరలిస్తుండగా ఉప్పరి సీతారామరాజు అనే వ్యక్తిని పట్టుకుని అతని నుంచి 8 బాటిళ్ల గోవా మద్యం స్వాధీనం చేసుకున్నట్లు తెలియజేశారు. అనంతరం మద్యం తరలిస్తున్న వ్యక్తి పై కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ సిబ్బంది మల్లన గౌడ్, సయ్యద్ బాషా, శ్రీనివాస్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆ ఇద్దరిలో బీఆర్ఎస్ టికెట్ దక్కేది ఎవరికో..?

- తగ్గేది లేదంటున్న కసిరెడ్డి నారాయణరెడ్డి..!
- బీసీ కోటాలో వస్తుందని జైపాల్ ఆశలు..



నవతెలంగాణ- కల్వకుర్తి టౌన్

తెలంగాణ రాష్ట్రంలో మరో నాలుగు నెలల్లో అసెంబ్లీ ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే అవకాశాలు ఉండడంతో అప్పుడే నియోజక వర్గాలలో ఎన్నికల వేడి మొదలైంది. ప్రతి ఎన్ని కలలో విలక్షణమైన తీర్పునిచ్చే కల్వకుర్తి నియో జకవర్గంలో ఈసారి ఎన్నికల ఫలితాలపై నియోజవర్గంలో ఆసక్తికరమైన చర్చ కొన సాగుతుంది. ఎన్నికల నోటిఫికేషన్ రాకముందే అధికార పార్టీలో అభ్యర్థుల ఎంపికపై జోరుగా చర్చ కొనసాగుతుంది. బీఆర్ఎస్ టికెట్ ను నియోజవర్గానికి చెందిన ఐదుగురు ముఖ్య నాయకులు ఆశిస్తున్నప్పటికీ పోటీ మాత్రం ఇద్దరి మధ్య ఉన్నట్లు ప్రచారం సాగుతుంది. గత అసెంబ్లీ ఎన్నికలలో అధికార పార్టీ టికెట్ ఆశించి బంగపడ్డ ప్రస్తుత ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి ఈసారి తగ్గేదే లేదంటున్నారు. పార్టీ టికెట్ కోసం ఆయన తీవ్రంగా ప్రయత్నిసున్నట్లు సమాచారం. మంత్రి కేటీఆర్ కు సన్నిహితంగా ఉండడంతో పార్టీ టికెట్ ఈసారి ఆయనకే దక్కుతుందన్న ప్రచారం సాగుతుంది. ప్రస్తుతం అధికార పార్టీ ఎమ్మెల్యేగా ఉన్న జైపాల్ యాదవ్ మరోసారి బీసీ కోటాలు టికెట్ తనకే వస్తుందని నమ్మకంతో ముందుకు సాగుతున్నారు. అయితే ఆయన పనితీరుపై నియోజకవర్గంలో పార్టీ నాయకులు ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నట్లు ప్రచారం సాగుతుంది. రాష్ట్ర వ్యాప్తంగా సర్వే ప్రకారంగానే పార్టీ టికెట్లు వస్తుందని ఇప్పటికే సీఎం కేసీఆర్ లీకులు ఇచ్చారు. సిట్టింగ్ ఎమ్మెల్యేలు చేజారి పోవద్దని ఉద్దేశంతో ఈ మధ్యకాలంలో సిట్టింగ్లకే పార్టీ టికెట్లు అన్న ప్రచారం మొదలుపెట్టారు. పార్టీ టికెట్లు ప్రకటించే నాటికి సర్వేలో ఎవరు ముందు వరుసలో ఉంటే వారికే టికెట్ వచ్చే అవకాశాలు ఉన్నట్లు ప్రచారం సాగుతుంది.

బీఆర్ఎస్ టికెట్ రేసులో ఐదుగురు ముఖ్య నాయకులు..!

కల్వకుర్తి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో టికెట్ దక్కించుకునేందుకు ఉమ్మడి జిల్లా ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి తో పాటు ప్రస్తుత ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, జిల్లా పరిషత్తు వైస్ చైర్మన్ ఠాగూర్ బాలాజీ సింగ్, కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం, సీనియర్ నాయకులు గోలి శ్రీనివాసరెడ్డి లు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. చివరికి పార్టీ టికెట్ ఎవరికీ దక్కుతుందో వేచి చూడాలి.

నేడు జాతీయ నులి పురుగుల దినోత్సవం

నవతెలంగాణ -వీపనగండ్ల

మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశా కార్యకర్తలకు, ఏఎన్ఎంలకు జాతీయ నులి పురుగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వైద్య అధికారి డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ గురువారం జాతీయ నులిపురుగుల దినోత్సవం సందర్భంగా ఒకటి నుంచి 19 ఏళ్లలోపు పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు వేయాలని సిబ్బందికి సూచించారు. మండలంలోని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి జాతీయ నులి పురుగుల దినోత్సవం విజయవంతం చేయాలని కోరారు. అదేవిధంగా ఆరోగ్య సిబ్బంది పకడ్బందీగా కార్యక్రమాన్ని నిర్వహించాలని సూచించారు ఈ కార్యక్రమంలో డాక్టర్ రాజశేఖర్, సూపర్వైజర్,


ఆశ కార్యకర్తలు, ఏఎన్ఎంలు, సిబ్బంది పాల్గొన్నారు

సబ్సిడీ రుణాలు రైతన్నకు అందేనా...?

• 187ఎకరాలు ఆయిల్ ఫామ్ తోటలు



నవ తెలంగాణ -రేవల్లి

రేవల్లి మండల పరిధిలోని ఉన్న 12 గ్రామాలు వనపర్తి జిల్లాలో ఒక భాగంగా అతి ముఖ్యమైన గ్రామాలతో కలుపుకొని రేవల్లి మండలం 19,500 ఎకరాలలో పండించే భూమి వ్యవసాయ రంగంలో ముందుంది. మండలం మొత్తంలో ఎక్కువగా తరి పొలాల్లో పండించేది వరి ధాన్యం బీ-వరి మొత్తంలో పండిస్తున్న పంట పొలాల సంఖ్య 8,625 ఎకరాలు, ప్రతీ సంవత్సరం రెండు కార్లుగా పండిస్తారు. చెరువుల కింద పండే పంటలు 1,853ఎకరాలు, అలాగే కాలువలు, బోర్లు ద్వారా 2,433 ఎకరాలు పండిస్తున్నారు.

మండలంలో మొత్తం రూ.96,345 లక్షల విత్తనాలు రైతులకు రాయితీ ఇవ్వబడింది. మండలంలో మరియు గ్రామాలలో క్లస్టర్ వారిగా ఏఈఓ నియామకం పరంగా రైతులకు అందుబాటులో ఉంటామని అధికారులు చెబుతున్నారు.

2,101 ఎకరాలలో మిట్ట పొలాల్లో ఎక్కువగా పండించేది పత్తి, మొక్కజొన్న, కంది, ఆముదం, పెసర్లు, మినుములు, పొద్దుతిరుగుడు, వేరుశనగ మొదలగు పంటలు పండిస్తారు. వీటికి అందే నీళ్ల బోర్లు, కాల్వల ద్వారా ఉపయోగిస్తున్నారు. మండల మొత్తంలో రైతుబంధు అందుకుంటున్న 8,121 మంది రైతులు సొంత పొలాలు పండిస్తున్న వారికి పెట్టుబడి సహాయం కొరకు రైతుబధు పథకం ద్వారా ప్రతి ఎకరానికి ప్రతి పంట కాలానికి రూ.5వేల చొప్పున రెండు కాలాలకు ఎకరానికి రూ.10వేలు ప్రభుత్వం ఇచ్చింది. ఒక కుంట భూమి ఉన్న వ్యక్తి ఏదైనా కారణంగా చనిపోతే ఆ వ్యక్తికి ప్రభుత్వం ఆర్థిక సహాయం అందిస్తున్న రైతుకి రూ.5లక్షలు అందజేస్తుంది. ఇప్పటివరకు 143 మంది మరణించిన రైతులకి రైతుభీమా లబ్ధి పొందడం జరిగింది.





రేవల్లి మండలంలో సబ్సిడీపై విత్తనాల సరపరా చేస్తున్నాం..

సబ్సిడీపై జీలుగ విత్తనాలు రైతులకు రేవల్లి మండలంలో మొత్తం రూ.96,345లక్షల విత్తనాలు రైతులకు రాయితీ ఇచ్చాము. మండలంలో, గ్రామాలలో క్లస్టర్ వారిగా ఏఈఓ నియామకం పరంగా నిత్యం రైతులకు అందుబాటులో ఉంటాం. కల్తీ మందులు విత్తనాలు అమ్మే వ్యాపారులపై కేసు చేస్తాం.



- అగ్రికల్చర్ ఆఫీసర్ అనిల్ కుమార్

తప్పులు లేకుండా ఓటరు జాబితా తయారు చేయాలి : కలెక్టర్

నవతెలంగాణ -వనపర్తి

ఎన్నికల ఓటరు జాబితా తప్పులు లేకుండా శుద్ధమైనదిగా తయారు చేసుకోవడంలో బూత్ లెవల్ అధికారుల సేవలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ సూచించారు. బుధవారం మధ్యాహ్నం వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా, నియోజకవర్గ ఎన్నికల శిక్షకులతో సమీక్ష నిర్వహించి వారికి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సలహాలు సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ వివరిస్తూ ఎన్నికలు సజావుగా, నిష్పక్షపాతంగా నిర్వహించడానికి శుద్ధమైన ఓటరు జాబితా రూపొందించుకోవడం చాలా అవసరమన్నారు. తప్పులు లేని ఓటరు జాబితా తయారు చేసుకునేందుకు బూత్ స్థాయిలో బీఎస్ఓలది కీలక పాత్ర ఉంటుందన్నారు. ఇంటింటికి తిరిగి పూర్తి వివరాలు సేకరించి తగిన ఆధారాలు సేకరించాల్సి బాధ్యత బీఎల్ఓలపై ఉంటుందన్నారు. అందువల్ల ప్రస్తుతం స్పెషల్ సమ్మరి రివిజన్-2 ప్రకారం నూతనంగా వచ్చిన నిబంధనలు, మార్పులు, సడలింపులపై బీఎల్ఓలకు మంచి శిక్షణ ఇచ్చి వారి సేవలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ముఖ్యంగా ఫారం 6, 7, 8పై పూర్తి అవగాహన కల్పించాలన్నారు. జిల్లా స్థాయి ఎన్నికల శిక్షకులు మాస్టర్ ట్రైనర్‌లు నియోజకవర్గ ట్రైనర్లకు శిక్షణ ఇస్తారని, ఈ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఏమైనా అనుమానాలు ఉంటే నివృత్తి చేసుకోవాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ ఎలక్షన్ సెక్షన్ సుపరిండేంట్ రమేష్ రెడ్డి, మాస్టర్ ట్రైనర్‌లు, నియోజకవర్గ ట్రైనర్‌లు పాల్గొన్నారు.



అదనపు కలెక్టర్‌గా ఎస్.తిరుపతిరావు



వనపర్తి : వనపర్తి జిల్లా అదనపు కలెక్టర్‌గా ఎస్.తిరుపతిరావు రెవెన్యూ బాధ్యతలు స్వీకరించారు. రంగారెడ్డి జిల్లాలో అదనపు కలెక్టర్ రెవెన్యూగా దాదాపు రెండున్నర సంవత్సరాలు విధు లు నిర్వహించిన ఎస్.తిరుపతి రావును వనపర్తి జిల్లాకు రాష్ట్ర ప్రభుత్వం బదిలీ చేసింది. కాగా బుధవారం ఉదయం ఐడీఓసీ కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్‌ను కలిసి మొక్కను అందజేశారు. అనంతరం అదనపు కలెక్టర్ రెవెన్యూ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో వనపర్తి జిల్లా అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని, పాలనా యంత్రాంగానికి అవసరమైన సేవలు అందిస్తానన్నారు. అనంతరం అదనపు కలెక్టర్‌ను జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్చాలు అందజేశారు.

తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా



నవ తెలంగాణ -కొత్తకోట

కొత్తకోట గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ బుధవారం సీఐటీయూ ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి తహశీల్దార్ బాల్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ వనపర్తి జిల్లా ఉపాధ్యక్షులు మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించి ప్రమాద భీమా రూ.10లక్షలు ఇవ్వాలని ఆయన కోరారు. పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించి పండగ సెలవులు ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తిరుపతయ్య, కరీము, భాస్కర్, గోపాలు, రాములు, అశోకు, గోవిందమ్మ, అరుణ తదితరులు పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

పానగల్ : పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఆయా గ్రామాల సర్పంచ్‌లు డిమాండ్ చేశారు. బుధవారం పాన్‌గల్ మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ శ్రీధర్ రెడ్డి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో తెల్లరాళ్లపల్లి తండా గ్రామ సర్పంచ్ శాంతమ్మ, మాందాపూర్ సర్పంచ్ జయ రాములు, పాన్‌గల్ ఎంపీటీసీ సభ్యులు హైమావతి, ఆయా గ్రామాల సర్పంచులు గ్రామసభ ప్రారంభం దశలో గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరారు. అదేవిధంగా గ్రామ పంచాయతీలో నెలకొన్న సమస్యలు మంచినీరు, విద్యుత్, ఇండ్లు, ఇళ్ల స్థలాలు, గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని సమావేశానికి హాజరైన కొల్లాపూర్ శాసనసభ్యులు బీరం హర్షవర్ధన్‌రెడ్డిని నిలదీశారు. 14రోజుల నుండి పంచాయతీ కార్మికులు తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరుతుంటే నేటి వరకు సమస్యలను పరిష్కరించలేదని మండిపడ్డారు. గ్రామాల్లో విద్యుత్ స్తంభాలు, విద్యుత్ కనెక్షన్‌తో పాటు ఎల్ఐడీ బలుపులు వేసే అధికారాన్ని గ్రామపంచాయతీకి అప్పగించాలని పంచాయతీలలో ఉన్న పెండింగ్ బిల్లు చెల్లించాలని, నిరుపేదలకు ఇల్లు, ఇల్లు స్థలాలు, రేషన్ కార్డు, పింఛన్లు తదితర సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే స్పందిస్తూ పంచాయతీ కార్మికుల పరిష్కారం కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని, ప్రజల్లో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నాగేశ్వర్‌రెడ్డి, విద్యాధికారి లక్ష్మణ్ నాయక్, వైద్య అధికారులు, వివిధ శాఖ అధికారులు, ఎంపీటీసీలు, సర్పంచులు పాల్గొన్నారు.



'సమస్య పరిష్కరించకపోతే ఉద్యమం తప్పదు'

నవ తెలంగాణ -పాన్‌గల్

గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించకపోతే ఉద్యమం తప్పదని సర్పంచ్‌ల సంఘం గౌరవ జిల్లా అధ్యక్షుడు ఎం.బాల్యానాయక్ హెచ్చరించారు. బుధవారం అంబేద్కర్ చౌరస్తా నుండి ఎంపీడీవో కార్యాలయం వరకు ర్యాలీగా వచ్చి జనరల్ బాడీ సమావేశాన్ని పంచాయతీ కార్మికులు దిగ్బంధం చేశారు. దాదాపు 3గంటల పాటు మండల పరిషత్ కార్యాలయం ముందు పంచాయతీ కార్మికులు బైఠాయించారు. పరిస్థితి ఉద్రిక్త కావడంతో పోలీసులు జోక్యం చేసుకున్నా కూడా కార్మికులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.





దీంతో కొల్లాపూర్ శాసనసభ్యులు బీరం హర్షవర్ధన్‌రెడ్డి సమావేశం నుండి బయటికి వచ్చి గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలపై రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్తామని, కార్మికుల సమస్యను పరిష్కారం కోసం కృషి చేస్తామని హామి ఇచ్చారు. స్పెషల్‌గా పంచాయతీ కార్మికులకు డబల్ బెడ్‌రూమ్, భీమా పథకం, కావలసిన రుణ సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్ లు శాంతమ్మ, జయ రాములు, ఎంపీటీసీ హైమావతి, గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.బాల్యం, జేసీ నాయకులు రాము, వివిధ డెడ్ ఇండియన్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

లక్ష ఆర్థిక సాయం త్వరగా ఇవ్వాలి : విశ్వకర్మ ఐక్య సంఘం

వనపర్తి : కుల వృత్తుల వారికి రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వనున్న లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని త్వరగా అందజేయా విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం జిల్లా అధ్యక్షుడు పరమేశ్వర చారి డిమాండ్ చేశారు. విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం ఆధ్వర్యంలో బ్రహ్మంగారి గుడి దగ్గర బుధవారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం చేతి వృత్తుల వారికి లక్ష రూపాయల ఆర్థిక సాయం ఇస్తామని ప్రకటించి విశ్వబ్రాహ్మణ జాతిలో చేతివృత్తులు నడవక చాలా ఇబ్బందుల్లో ఉన్న కమ్మరి, వడ్ల, కంచరి, శిల్పి, స్వర్ణకార వృత్తులు చేసుకునే వారికి ప్రభుత్వం ప్రకటించిన లక్ష రూపాయల ఆర్థిక సాయం వస్తదనే ఆశతో కుల, ఆదాయ సర్టిఫికెట్ల కొరకు చాలా ఇబ్బందులు పడి దరఖాస్తు చేసుకున్న గ్రామాలు, పట్టణాల్లో అధికారులు సరైన ఎంక్వయిరీలు చేయక ప్రభుత్వం ప్రకటించిన 15వృత్తుల వారె కాక వేరే వారికి కూడా అధికారులు సెలక్షన్ చేస్తూ లిస్టులు ప్రకటించారు. ఇప్పటికైనా ప్రభుత్వం ప్రకటించిన లక్ష రూపాయల ఆర్థిక సాయం గ్రామాలు, పట్టణాల్లో ఉండే అర్హులకు అందే విధంగా అధికారులు చూడాలని కోరారు. కొందరు అధికారులు వారికి ఇష్టం వచ్చిన వారిని సెలక్షన్ చేస్తున్నారని, రాజకీయాలకు అతీతంగా నిజమైన అర్హులకు లక్ష రూపాయల ఆర్థిక సాయం అందించాలన్నారు. ఇప్పటికైనా అర్హులైన విశ్వబ్రాహ్మణులందరికీ లక్ష రూపాయలు ఆర్థిక సాయం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బిక్షపతిఆచారి, రాష్ట్ర నాయకులు ఎన్.సత్యనారాయణచారి, సంతోషాచారి, హేమంత్‌ఆచారి పాల్గొన్నారు.



రోడ్లు గుంతలమయం...

• చిరుజల్లులకే ముప్ప తిప్పలు • పట్టించుకోని పాలకులు

నవ తెలంగాణ -రేవల్లి

మండల కేంద్రంలో చిరుజల్లులకే ముప్ప తిప్పలు పడుతున్నామని వాహనదారులు, గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం కురిసిన చిన్నపాటి వర్షంతో రేవల్లి రక్షక భట నిలయం, యూనియన్ బ్యాంక్ దగ్గర ప్రధాన రోడ్లపై గుంతలు ఏర్పడి నీళ్ల నిలవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వాహన దారులు, గ్రామస్తులు వాపోయారు. నాగపూర్ గ్రామంలో తరుచుగా తిరిగే ప్రధాన రోడ్లపై బస్టాండ్‌లో వర్షపు నీళ్ల నిలవడంతో రాకపోక లకు ఇబ్బందిగా గ్రామస్తులు తెలిపారు. అధికారులు స్పందించి వర్షపు నీటిని మురికి కాలువలకు వెళ్లే ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. లేకుంటే ముందు ముందు భారీ వర్షాలతో ఈ సమస్యగా మరింత దారుణంగా మారుతుందని గ్రామస్తులు, వాహన దారులు తెలిపారు.





ఎల్‌ఓసి అందజేత



నవతెలంగాణ -ఆత్మకూరు

ఆత్మకూరు పట్టణంలో ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి ఆదేశానుసారం బుధవారం నాలుగో వార్డ్‌కు చెందిన కురువ తంగేటి జ్యోతి తండ్రి పెద్ద మల్లేష్‌కు ఆపరేషన్ నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన రూ.90వేల చెక్కును వారి కుటుంబ సభ్యులకు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు రవికుమార్ యాదవ్, నాలుగో వార్డు మున్సిపల్ కో-ఆప్షన్ సభ్యులు కురువ మల్లేష్, గోపాన్‌పేట సర్పంచ్ ఆంజనేయులు, పెద్ద మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

మండల మహిళా సర్వసభ్య సమావేశం



నవ తెలంగాణ -ఆత్మకూరు

ఆత్మకూరు పట్టణంలోని మహిళా సమైక్య భవనం నందు బుధవారం 19వ మండల మహిళా సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఇటి కార్యక్రమంలో శ్రీనిధి డిపాజిట్లపై వచ్చిన వడ్డీలను చెక్కుల ద్వారా పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి మండల పరిషత్ అధ్యక్షులు బంగారు శ్రీనివాసులు, మండల అభివృద్ధి అధికారి వెంకటేశ్వర్లు, ఎస్‌బీఐ, ఏపీజీవీబీ ఫీల్డ్ ఆఫీసర్లు పాల్గొన్నారు. అనంతరం ఇక్కడ పనిచేసిన ఏపీఎం బదిలీపై వెళ్లిన ఏపీఎంకు, కొత్తగా వచ్చిన వారికి సన్మానించారు.

క్రైస్తవులపై దాడులు ఆపాలని శాంతి ర్యాలీ



నవ తెలంగాణ -కొత్తకోట

మణిపూర్‌లో క్రైస్తవులపై, పాస్టర్లపై దాడులు చేయడం చర్చిలను ధ్వంసం చేయడంపై నిరసనగా బుధవారం కొత్తకోటలో క్రైస్తవులు శాంతియుత ర్యాలీ నిర్వహించి చౌరస్తాలో ప్రార్థనలు నిర్వహించారు. మణిపూర్‌లో క్రైస్తవులు, పాస్టర్లపై దాడులు జరగకుండా చర్చిలను ధ్వంసం చేయకుండా అక్కడ శాంతియుతంగా వాతావరణం కలగాలని కోరారు. కేంద్ర ప్రభుత్వము క్రైస్తవులకు చర్చిలకు రక్షణ కల్పించాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పీఆర్.మెనో సైమన్, ప్రభాకర్, ఎంబీ చర్చ్ సంఘ చైర్మన్ సుభాష్, రీజియన్ పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు ఆర్.శాస్త్రి, కార్యదర్శి గోటూర్ పాల్, కోశాధికారి ఎం.విజయ్, సహాయ కార్యదర్శి విలియం, ఎన్.సుందర్, ఉపాధ్యక్షులు కే.కృపయ్య, ప్రియదర్శనం, ఎం.భాస్కర్, ఎస్.జయరాజు, నిక్సన్, ఎన్.రమేష్, జాన్, ఆరోను, కృష్ణయ్య పాల్గొన్నారు.

సొంతగుటికి తెరాస సీనియర్ నాయకులు

నవతెలంగణ -ధరూర్

జోగులాంబ గద్వాల తెరాస సీనియర్ నాయకులు గాజులపాడు రాఘవేంద్ర రెడ్డి కాంగ్రెస్‌లో చేరనున్నారు. డిల్లీలో రాహుల్ గాంధీ సమక్షంలో రేపు కాంగ్రెస్ పార్టీలో చెరనున్నట్లు తెలుస్తోంది. కాగా 2014 నుండి 2018 వరకు ధరూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడుగా వ్యవహరించిన ఆయన 2018 ఎన్నికల్లో తెరాస పార్టీ తీర్థం పుచ్చుకొని తెరాసలో పలువురు బలమైన నాయకులను చెర్చడంతో పాటు తెరాస గెలుపుకు కీలకంగా వ్యవహరించారు గాజులపాడు రాఘవేంద్ర రెడ్డి...అయితే గత కొంత కాలంగా పార్టీకి దూరంగా ఉన్న ఆయన రేపు అనూహ్యంగా కాంగ్రెస్ లో చెబుతున్నారని సమాచారం ఆయనతో పాటు ధరూర్ మండలానికి చెందిన సీనియర్ నాయకులు బండ్ల చంద్రశేఖర్ రెడ్డి కూడ డిల్లీకి వెళ్లినట్లు సమాచారం

ప్రజలు అప్రమత్తంగా వ్యవహరించాలి

• ఎస్ఐ శివానంద గౌడ్

నవతెలంగణ -ధరూర్

గడిచిన మూడు రోజుల నుంచి సర్వ మండలంలో విస్తారంగా వర్షాలు కురుస్తున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ప్రయాణ సమయంలో జాగ్రత్తలు వహించాలని మండల ఎస్ఐ శివానంద గౌడ్ పిలుపునిచ్చారు. బుధవారం తన కార్యాలయం నుండి ఎస్ఐ కురుమయ్య మాట్లాడుతూ వాహనదారులు, రైతులు, ప్రయాణికులు నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని అన్నారు. విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్‌లు చిన్న పిల్లలు ముట్టుకోకుండా చూడాలని సూచించారు. ప్రయాణ సమయంలో రోడ్లు, వంతెనలు తెగిపోయినా రాకపోకలకు ఆటంకాలు ఎదురైతే పోలీస్ అధికారులకు తెలపాలని కోరారు. చెరువులు, వాగులు, కుంటలు నీటితో నిండి ఉప్పొంగి ప్రమాద స్థాయిలో ప్రవహించినప్పుడు వాటిని దాటే సాహసం చేయరాదన్నారు. పాత పాడుబడ్డ ఇళ్లలో నివసించరాదని, పాడుబడ్డ బావుల వద్ద జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. ప్రత్యేక సేవలందించేందుకు పోలీస్ అధికారులు, సిబ్బంది అప్రమత్తం చేసి అందుబాటులో ఉంటారని ఆపత్కాలంలో ప్రజలు 100 నెంబర్‌కు ఫోన్ చేసి తగిన సహయం పొందవచ్చునని పేర్కొన్నారు. వాహనాలు నడిపే వారు వర్షాలతో రోడ్లు ఇబ్బందికరంగా మారుతాయని, ప్రమాదాలకు లోను కాకుండా గమ్యస్థానం చేరుకోవాలని అన్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో పోలీస్ శాఖ ఎల్లప్పుడు ముందుంటుందన్నారు.

బీఆర్ఎస్‌తోనే రైతులకు సంక్షేమ పథకాలు



నవతెలంగాణ -మరికల్

మరికల్ మండల కేంద్రంలో బుధవారము రైతు వేదిక ఆవరణ యందు రైతుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి, మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలోనే నిరుపేద రైతులకు సంక్షేమ పథకాలు అందించడం జరిగిందని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో వ్యవసాయానికి రైతులకు 24 గంటల కరెంటును సరఫరా చేయడం జరుగుతుందని వారు వివరించారు. టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి, రైతుల పట్ల విద్యుత్ సరఫరా విషయంలో నిర్లక్ష్యంగా మాట్లాడడం సమంజసం కాదని వారు విమర్శించారు. తెలంగాణ రాష్ట్రం రైతుల రాష్ట్రమని వారు గుర్తులు చేశారు. రైతుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే తగిన గుణపాఠం చెప్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో మరికల్ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన రైతులు హాజరయ్యారు. కార్యక్రమంలో మరికల్ గ్రామ సర్పంచ్ కె.గోవర్ధన్, రైతు సమన్వయ కమిటీ చైర్మన్ సంపత్ కుమార్, మండలం వైస్ ఎంపీపీ రవికుమార్, ఎంపీటీసీ గోపాల్, కో-ఆప్షన్ మెంబర్ మతీన్, తీలేర్ సింగల్ విండో చైర్మన్ రాజేందర్ గౌడ్, మరికల్ మండల టిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి అప్పంపల్లి కృష్ణారెడ్డి, ఇబ్రహీంపట్నం ఉప సర్పంచ్ పాపిరెడ్డి,మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు,ఉపసర్పంచ్లు, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు లంబడి తిరుపతయ్య, పట్టణ అధ్యక్షులు సురిటి చంద్రశేఖర్, జిల్లా నాయకుల రాజవర్దన్ రెడ్డి, కొండా రెడ్డి, లంబడి రాములు, వీరభసంత్, వివిధ గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
నాగర్‌కర్నూల్
గురువారం 20 జూలై 2023

'తెలంగాణలోని పాఠశాలలకు మహర్దశ '

నవ తెలంగాణ -వంగూరు

తెలంగాణలోని పాఠశాలలకు మహర్దశ వచ్చిందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే, గువ్వల బాలరాజు అన్నారు. బుధవారం మండల పరిధిలోని చౌదరి పల్లి గ్రామంలోని పాఠశాలలో రూ.12 లక్షలతో నూతనంగా నిర్మించనున్న అదనపు తరగతి గదుల నిర్మాణానికి శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రాథమిక విద్యాభివృద్ధి కోసం మధ్యాహ్న భోజన పథకం, హాస్టళ్లకు సన్నబియ్యం, ఉచిత పుస్తకాలు, రెండు జతల యూనిఫారాల పంపిణీ, చేయటంలో ప్రభుత్వం ముందంజలో ఉంది అన్నారు .తెలంగాణలో గతంలో ఎన్నడూ లేని విధంగా గురుకులాలు పెట్టి, నాణ్యమైన విద్యను పేదలకు అందుబాటులోకి తెచ్చారని పేర్కొన్నారు. అనంతరం గ్రామంలో పర్యటించి గ్రామ సమస్యలపై గ్రామస్తులతో చర్చించి, సమస్యలు పరిష్కారానికి త్వరగా పూర్తి చేసేందుకు అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కృష్ణారెడ్డి , జిల్లా కో -ఆప్షన్ సభ్యులు హమీద్, కల్వకుర్తి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మంద రాజేందర్ రెడ్డి, నాయకులు గణేష్ రావు, లాలు యాదవ్ సురేందర్ అరవింద్ రెడ్డి, తిరుమలేష్ మొగులాలు, మాధవి, భారతమ్మ, గ్రామస్థులు, అధికారులు పాల్గొన్నారు.



నాగర్ కర్నూల్ నూతన డిపో మేనేజర్‌గా దేవరాజు

నవతెలంగాణ- కందనూలు

నాగర్ కర్నూల్ డిపో మేనేజర్ గా పనిచేసిన బి. ధరమ్ సింగ్ బదిలీపై హనుమకొండ డిపోకు వెళ్ళారు. ఆయన స్థానంలో విజయవాడ బస్ స్టేషన్ నుండి ప్రమోషన్లో టి. దేవరాజు తేది 19-07-2023 రోజున పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ ధరమ్ సింగ్ డిపో లోని అన్నీ విభాగములు ఉద్యోగులను కొత్త డిపో మేనేజర్ పరిచయం చేస్తూ సమిష్టి కృషితో భవిష్యత్తులో మరింత ఉత్సాహముతో పని చేయాలని కోరారు.

కొమ్ముల శ్రీనివాస్ విగ్రహా ఆవిష్కరణ

నవతెలంగాణ పెద్దకొత్తపల్లి

మండల పరిధిలోని కొత్తపేట గ్రామానికి చెందిన కొమ్ముల చిత్ర నాథ్ తండ్రి కొమ్ముల శ్రీనివాసులు ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహాన్ని జూపల్లి అరుణ్, ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ బుధవారం ఆవిష్కరిం చారు. అనంతరం కొమ్ముల శ్రీనివాసులు విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. వీరివెంట ఎస్‌వి ఫౌండేషన్ చైర్మన్ నక్క వేణుగోపాల్ యాదవ్ , పెద్ద కొత్తపల్లి సర్పంచ్ ఆదేర్ల వెంకటేశ్వర రెడ్డి, గంట్రావుపల్లి సర్పంచ్ పగడాల చిన్నయ్య , దేవుని తిరుమలాపూర్ సర్పంచ్ సత్యం , మాజీ ఎంపీటీసీ దండు నరసింహ, వెన్నచర్ల ఎంపీటీసీ రవికుమార్ , కొల్లాపూర్ జూపల్లి యువసేన నాయకులు రహీం, పసుపుల నర్సింహ, గుమ్మకొండ రమేష్,కేతూరిధర్మతేష్, ఎల్లోజూ అరవింద్ చారి, ప్రజాప్రతినిధులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటికీ మొక్కల పంపిణీ



పెంట్ల వెల్లి : మండల పరిధిలోని మల్లేశ్వరం గ్రామంలో బుధవారం సర్పంచ్ నాగరాజు ఇంటి ఇంటికి హరితహారం మొక్కలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనుషులకు జీవనాధారమైన మొక్కలను అందరూ పెంచాలని ప్రతి ఒక్కరు మొక్కల పెంపకంలో భాగస్వామ్యం లు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితహారం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన గ్రామ ప్రజలను కోరారు.ప్రభుత్వం చేపట్టే ప్రతి కార్యక్రమం గ్రామాల అభివృద్ధికి తోడ్పడుతుందని ముఖ్యమంత్రి కేసీఆర్ గ్రామాల అభివృద్ధి ప్రధానామ ని ముందుకు వెళ్తున్నారని ఆయన తెలిపారు. కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

అతిథి అధ్యాపకుల నియామకానికి ఆహ్వానం

నవతెలంగాణ- బిజినేపల్లి.

మండలం పాలెం శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో 2023-2024 విద్యాసంవత్సరానికి డిగ్రీ విద్యార్థులకు భోధించేందుకు అతిథి అధ్యాపకులకు అర్హత కలిగిన అభ్యర్థుల నుండి దరఖాస్తులకు ఆహ్వానిస్తున్నామని కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.విద్యారాణి బుధవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. పొలిటికల్ సైన్స్ -1, కంప్యూటర్ సైన్స్-1, సంస్కృతం-1,బిఏ(ఎల్)తెలుగు-1, తెలుగు-1 పోస్టులకు గాను అర్హత కలిగిన అభ్యర్థులు తేదీ 21 శుక్రవారం సాయంత్రం 4 గంటల లోపు నేరుగా కళాశాలలో పూర్తి బయోడేటాతో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. పీజీలో 50 శాతం పర్సెంటేజ్ తో పాటు పి.హెచ్ డి, నెట్, సెట్ , బోధనా అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని అన్నారు.అప్లై చేసుకున్న అభ్యర్థులకు ఇంటర్వ్యూ తేదీని ఫోన్ ద్వారా తెలియజేస్తామని ఆమె తెలిపారు.

అచ్చంపేట రూరల్ : ప్రభుత్వ డిగ్రీ కళాశాల అమ్రాబాద్ యందు తాత్కాలిక పద్ధతిన అతిథి అధ్యాపకుల నియామకానికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ ఎం మదన్మోహన్ బుధవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. 2023-2024 విద్యా సంవత్సరానికి గాను కామర్స్ -2, ఇంగ్లీష్-1, హిస్టరీ-1, ఎకనామిక్స్-1, పొలిటికల్ సైన్స్-1, జువాలజీ-1, కంప్యూటర్ సైన్స్-1 పోస్టులు ఖాళీగా ఉన్నాయని ఆయన తెలిపారు. ఆయా సబ్జెక్టుల్లో పీజీలో 55% మార్కులు (ఎస్సీ /ఎస్టీ అభ్యర్థులకు ఆయా సబ్జెక్టు పీజీలో 50 % మార్కులు) కలిగిన వారు అర్హులు, సెట్ / నెట్/ స్లేట్ / పీహెచ్డీ కలిగిన వారికి ప్రథమ ప్రాధాన్యత ఉంటుందనీ , ఆసక్తి కలిగిన అభ్యర్థులు ఈనెల 22వ తేదీ సాయంత్రం 4 గంటల వరకు కళాశాలకు వచ్చి దరఖాస్తు అందజేయవలసిందిగా తెలిపారు.

పురుగుమందులకు సంబంధించిన నమూన సేకరణ

నవ తెలంగాణ- కందనూలు

మండలంలోని వివిధ పురుగుమందుల దుకాణాల్లో పురుగుమందులకు సంబంధించిన నమూనాలని తీసి ప్రయోగశాలకు వాటి యొక్క ప్రమాణాల నిమిత్తం తెలుసుకొనుటకు పంపించడమైనదని పి .నర్మద,మండల వ్యవసాయ అధికారి అన్నారు. రైతు బీమా పథకానికి దరఖాస్తు చేసుకోదగిన రైతులందరూ 2023 జూన్ 18వ తేదీ వరకు కొత్త పట్టాదారు పాసుపుస్తకాలు పొంది 18 నుంచి 59 సంవత్సరాల వయసు కలిగినటువంటి రైతులందరూ కూడా అర్హులుగా ఉండాలన్నారు. అదే విధంగా గతంలో బీమా పొందిన వారు వారి వివరాల్లో ఏమైనా మార్పులు నామిని వివరాల మార్పులు తదితర విషయాల్లో మార్పులు చేసుకొనుటకు కూడా ఏఈఓ లను సంప్రదించవలసిందిగా కొరారు. అదేవిధంగా ఆగస్టు 5 వ తేదీ రైతు బీమా నమోదు చేసుకొనుటకు చివరి గడువుగా గమనించగలరని తెలిపారు.

22 న ఉచిత పరీక్షలు

నవతెలంగాణ- కందనూలు

ఆకార ఆశ హాస్పిటల్ వారు తేదీ 22 జూలై 2023 రోజు శనివారం ఉచిత శరీర పునర్నిర్మాణ శస్త్ర చికిత్సల కోసం ఉచిత పరీక్షలను ప్రభుత్వ ఆసుపత్రి పాలెం నందు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు పరీక్షించెదరు ఈ పరీక్షలలో శస్త్ర చికిత్సలు అవసరం ఉన్నవారికి కూకట్పల్లి హైదరాబాద్ యందు శస్త్ర చికిత్సలు పూర్తిగా ఉచితముగా నిర్వహించెందుకు రవాణా మరియు ఉచిత భోజన వసతిని కల్పించారని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ సుధాకరాలాల్ తెలిపారు. అదేవిధంగా కోల్పోయిన మాట ఆహారం నమిలి మింగడం కోసం అవయవ పునర్నిర్మాణ శస్త్ర చికిత్సలు మరియు మొదలగు వాటికి అన్నింటికీ ఉచితంగా కూకట్పల్లిలో గల ఆసుపత్రి యందు నిర్వహించి పూర్తిగా రవాణా సౌకర్యం మరియు భోజన వసతి కల్పించబడును ఇట్టి సౌకర్యాన్ని నాగర్ కర్నూల్ జిల్లా ప్రజలు వినియోగించుకోవలసిందిగా జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ సుధాకర్లాల్ మరియు డాక్టర్ రవి కుమార్ గారలు విజ్ఞప్తి చేస్తున్నారు.

సిఐకి ఘన సన్మానం

నవ తెలంగాణ- వెల్దండ

వెల్దండ సర్కిల్ ఇన్స్పెక్టర్ గా ఇటీవల బాధ్యతలు చే పట్టిన సోమ నరసయ్యను వెల్దండ సింగిల్ విండో వైస్ చైర్మన్ సంజీవ్ కుమార్ యాదవ్, జక్కుల చిన్న జంగయ్య యాదవ్ లు శాలువ కప్పి పూల మాలలు వేసి ఘనంగా సత్క రించారు. స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. మండలంలో శాంతి భద్రతల పరిరక్షణ కోసం కృషి చేయాలని సిఐ సోమ నరయ్య ను కోరారు. ఈ కార్యక్రమంలో జక్కుల కృష్ణయ్య , మీసాల అంజయ్య , శ్రీనివాస్ యాదవ్ , అంజి యాదవ్ , శ్రీశైలం, కొండల్, రామ్ కోటి, రవీందర్ , కొండయ్య , జక్కుల మల్లేష్ యాదవ్ , నిజమోద్దిన్ , మహేష్ పాల్గొన్నారు.



ప్రభుత్వ పథకాలను నిరంతరం తెలుసుకోవాలి

- 9 ఏళ్ల కేంద్ర ప్రభుత్వ విజయాలపై రెండు రోజుల ఫోటో ఎగ్జిబిషన్
- కలెక్టర్ పి.ఉదయ్ కుమార్

నవతెలంగాణ- కందనూలు

ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాల గురించి ప్రజలు నిరంతరం తెలుసుకోవాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ పి. ఉదయ్ కుమార్ పిలుపునిచ్చారు. పూర్తి అవగాహన ఉన్నప్పుడు మాత్రమే పథకాలను ఉపయోగించుకోవచ్చు అన్నారు. కేంద్ర ప్రభుత్వం గత 9 ఏళ్ల కాలంలో సాధించిన అభివృద్ధి విజయాలపై '9 సంవత్సరాల సేవ, సుపరిపాలన, పేదల సంక్షేమం' పేరుతో కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖకు చెందిన సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ (సీబీసీ) ఏర్పాటు చేసిన రెండు రోజుల ఫోటో ఎగ్జిబిషన్‌ను బుధవారం నాగర్ కర్నూల్ లో పత్రికా సమాచార కార్యాలయం అదనపు డైరెక్టర్ జనరల్ శృతి పాటిల్ తో కలిసి ఆయన ప్రారంభించారు. టీచర్స్ కాలనీ హిమాలయ హెూటల్ వద్ద ఏర్పాటు చేసిన ఈ ఫోటో ఎగ్జిబిషన్ ద్వారా కేంద్ర ప్రభుత్వం వివిధ రంగాలలో సాధించిన అభివృద్ధిని తెలుసుకోవచ్చు అని కలెక్టర్ పేర్కొన్నారు. పీఐబీ అదనపు డీజీ శృతి



పాటిల్ మాట్లాడుతూ ఈ ఎగ్జిబిషన్ వ్యవసాయం, మహిళా శిశు సంక్షేమం తో పాటు డిజిటల్ ఆర్థిక రంగంలో తెచ్చిన ప్రగతిశీల మార్పులను వివరిస్తుంది పేర్కొన్నారు. 9 ఏళ్ల పరిపాలనకు ఇది ఒక ప్రోగ్రెస్ కార్డ్ అని చెప్పారు. ఈ ఎగ్జిబిషన్‌ను ఈ నెల 20 వరకు కొనసాగుతుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పీఐబీ డెప్యూటీ డైరెక్టర్ డాక్టర్ మానస్ కృష్ణకాంత్, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

మనం అందరం నిత్య విద్యార్థులమే

నవతెలంగాణ- కందనూలు

మనం అందరం నిత్య విద్యార్థులమే. ప్రతీ రోజు నిరంతరం మనం ఏదో ఒక విషయం నేర్చుకుంటూనే ఉన్నాం. మరీ ముఖ్యంగా జర్నలిజంలో నిరంతరం మనల్ని మనం నవీకరించుకోవాలని నాగర్ కర్నూల్ జిల్లా పాలనాధికారి పి. ఉదయ్ కుమార్ అన్నారు. బుధవారం స్థానిక హిమాలయ హెూటల్ లో జర్నలిస్టులకు ఏర్పాటు చేసిన వార్తలాప్ - వర్క్ షాప్ లో ముఖ్య అతిథిగా జిల్లా పాలనాధికారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా పాలనాధికారి మాట్లాడుతూ పిఐబి లాంటి కేంద్ర ప్రభుత్వ కార్యాలయం నేడు మన మధ్యకు వచ్చి జిల్లా స్థాయిలో వర్క్ షాప్‌లను నిర్వహిస్తోందని, ఇందుకు పిఐబి బృందాన్ని అభినందిస్తున్నాను. ప్రింట్ మీడియా నుంచి ఎలక్ట్రానిక్ మీడియా తర్వాత నేడు ఇంటర్నెట్ వినియోగం పెరిగిన తరుణంలో వేగంగా ఖచ్చితమైన వార్తలను అందించాల్సిన కర్తవ్యం మీడియాపై ఉంది. అదే సమయంలో వాటి సోర్స్ ను చూడటం కూడా క్లిష్టతరమైందని అన్నారు.కేంద్ర సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ ఆధీనంలోని పత్రికా సమాచార కార్యాలయం ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిలా పని చేస్తోందని, కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన ఖచ్చితమైన సమాచారాన్ని ప్రజలకు, మీడియా కు చేరవేయడంలో పత్రికా సమాచార కార్యాలయం ముఖ్య పాత్ర పోషిస్తోందని తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల అదనపు డైరెక్టర్ జనరల్ శృతి పాటిల్ తన స్వాగతోపన్యాసం లో తెలిపారు. జర్నలిస్టులు నైతిక విలువలు పాటిస్తూ, ఖచ్చితమైన వార్తలను సేకరించి ప్రజలకు మరిన్ని మంచి వార్తలు అందేలా చూడాలని ఈ వర్క్ షాప్ కి వక్త గా హాజరైన శ్రీ రాము అన్నారు. డిజిటల్ యుగంలో మనం కేవలం వార్తలే కాకుండా మనం వాడే మొబైల్ ఫోన్లు తరచూ అప్డేట్ చేస్తూ ఉండాలని, ఈ సైబర్ యుగంలో మనం డేటా ను సురక్షితంగా ఉంచుకోవాల్సిన అవసరాన్ని గురించి మరో వక్త సి డాక్ సైంటిస్ట్ శ్రీ జగదీప్ బాబు అన్నారు. పిఐబి పనితీరుని పి.పి.టి ప్రెజెంటేషన్ ద్వారా అంతకు ముందు జాయింట్ డైరెక్టర్ శ్రీ బాలకృష్ణ వివరణాత్మకంగా వివరించారు. ఈ కార్యక్రమంలో పిఐబి డిప్యూటీ డైరెక్టర్ డా. మానస్ కృష్ణ కాంత్ తో పాటు పిఐబి అధికారులు, డి.పి.ఆర్.ఓ శ్రీ పి. సీతా రామ్ నాయక్ కూడా పాల్గొన్నారు..

"ఉపాధ్యాయ విద్యారంగ సమస్యలపై పోరాటాల్లో పాల్గొనండి!

కందనూలు : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ఉపాధ్యాయ, విద్యారంగ వ్యతిరేక విధానాలపై యుఎస్పీసి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దశలవారీ పోరాటంలో ఉపాధ్యాయులు కీలకంగా పాల్గొనాలని యుఎస్పీసి నాగర్ కర్నూల్ జిల్లా స్టీరింగ్ కమిటీ పిలుపునిచ్చింది. స్టీరింగ్ కమిటీ కన్వీనర్లు టిఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్.యం.శ్రీధర్ శర్మ, డిటిఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జె.రామస్వామి, కె.లక్ష్మణ్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల పాలిట శాపంగా పరిణమించిన సామాజిక ఆర్థిక భద్రత లేని సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ పునరుద్ధరించాలని ఆ మేరకు కేంద్ర ప్రభుత్వం సిపిఎస్ అమలుకు కారణమైన పిఎఫ్ఆర్డీఏ చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా ఉపాధ్యాయ ఉద్యోగుల ఆదాయపు పన్ను (ఐటి)



మినహాయింపు పరిమితిని రూ.8 లక్షలకు పెంచుతూ పొదుపు మొత్తాలపై ఇచ్చే రాయితీని 3 లక్షల రూపాయలకు పెంచాలని డిమాండ్ చేశారు. విద్యా వ్యవస్థను ప్రైవేటు కార్పోరేటు పరం చేసేలా ఉన్న జాతీయ విద్యావిధానం -2020 ను రద్దు చేయాలని, కేంద్ర ప్రభుత్వం కనుసన్నలలో ఎన్సీఈఆర్టీ సిలబస్ హేతుబద్దీకరణ పేరుతో చరిత్ర, విజ్ఞాన శాస్త్రాలలో కొన్ని అంశాలను తొలగింపును ఉపసం హరించు కోవాలనీ డిమాండ్ చేశారు.ఈ సమస్యల పరిష్కా రానికై జూలై 19 న మండలాల్లో బైక్ ర్యాలీలు, జూలై 23 న జాయింట్ ఫోరమ్ ఫర్ రిస్టోరేషన్ ఆఫ్ ఓల్డ్ పెన్షన్ ఆధ్వర్యంలో హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సదస్సు, ఆగస్టు 12 న జిల్లా కేంద్రాల్లో ర్యాలీలు ధర్నా నిర్వహించి, సెప్టెంబర్ 1 న చలో హైదరాబాద్, ఇందిరా పార్కులో మహా ధర్నా నిర్వహించ బడుతున్నందున ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆమేరకు కార్యక్రమాల గోడపత్రిక, కరపత్రాలను విడుదల చేశారు. కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ పూర్వ అధ్యక్షుడు పి.వహీద్ ఖాన్, జిల్లా కార్యదర్శులు ఎస్.చంద్రశేఖర్, సి.తిరుపతయ్య, డిటిఎఫ్ జిల్లా కార్యదర్శులు శోభన్ బాబు, మోతీరాం, తిరుపతయ్య, పాల్గొన్నారు.

జీపీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి



పెంట్లవెల్లి : మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్మికులు గత 14 రోజుల నుంచి సమ్మె చేస్తా ఉన్న ప్రభుత్వానికి వీరిపై ఏమాత్రం శ్రద్ధ లేదని గ్రామాలు మొత్తం మురికి కూపాలుగా ఈ వర్షానికి కంపు వాసన కొట్టి ప్రజలు రోగాలు పాలవుతున్న ప్రభుత్వం పట్టించుకున్న పాపాన లేదని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు డి ఈశ్వర్ అన్నారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్ష కార్యదర్శులు శ్రీనివాసులు, చిట్టెమ్మ, ఆములమ్మ, కృష్ణయ్య, దేవమ్మ, చిన్నమ్మ, శాలమ్మ, రామస్వామి, ఈశ్వరయ్య, కురుమయ్య, నాగమ్మ, ఈశ్వరయ్య ఈశ్వర్, బాలరాజు, మామియ్య, శ్రీకృష్ణ పాల్గొన్నారు.

వంగూరు : గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బండపల్లి బాలస్వామి వంగూరు మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్మికులు 13 రోజులుగా సమ్మె చేస్తున్న సందర్భంగా మానవ హాహారంలో సంపూర్ణ మద్దతు ప్రకటించారు. కార్యక్రమంలో జనార్ధన్ వెంకటయ్య ఈదమయ్యా బాలనారి రేణుక తదితరులు ఉన్నారు.

బల్మూరు : గ్రామపంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మె బుధవారం నాటికి 14వ రోజుకు చేరుకున్నది. సమ్మెలో పాల్గొన్న నాయకులు పంచాయతీ వర్కర్లు ఉన్నారు.

తాడూరు :గ్రామపంచాయతీ కార్మికులతో ప్రభుత్వం చర్చలు జరపాలి సిఐటియు జిల్లా కోశాధికారి జి అశోక్ గ్రామపంచాయతీ కార్మికులతో ప్రభుత్వం చర్చలు జరిపి కార్మికులను పర్మనెంట్ చేసి వేతనాలు పెంచాలని సిఐటియు జిల్లా కోశాధికారి జి అశోక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు బుధవారం తాడూరు మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ముందు నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బాలయ్య జంగయ్య బాలస్వామి బాలచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు

కోడేరు : మండల కేంద్రంలో బుధవారం పారిశుద్ధ్య కార్మికులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ముందు 14వ రోజు సమ్మెలో భాగంగా వర్షాన్ని సైతం లెక్కచేయకుండా నిరసన కార్యక్రమం నిర్వహి ంచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరా స్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండ లంలోని ఆయా గ్రామాల పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

నవ తెలంగాణ - అచ్చంపేట రూరల్



గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలంటూ ప్రతిపక్ష పార్టీలు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో అచ్చంపేట పట్టణంలో బుధవారం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. జరిగిందనీ సిబిటియు జిల్లా కార్యదర్శి ఎస్ మల్లేష్ అన్నారు. ఈ సమావేశానికి కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అడ్వకేట్ రాజేందర్, డిఎస్పి పార్టీ తాలూకా ఇంచార్జ్ కొయ్యల శ్రీను, గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి ఎం శంకర్ నాయక్ పాల్గొని మాట్లాడారు. ఈ సమావేశంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు అడ్వకేట్ గంగాపురం రాజేందర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గ్రామపంచాయతీ కార్మికులు 50 వేల మంది 550 మండలాలలో తమ జీతం 19500 పెంచాలని గత 14 రోజులుగా సమ్మె చేస్తున్న ముఖ్యమంత్రి స్పందించడం లేదని ఎద్దేవా చేశారు. కార్యక్రమంలో బి ఎస్ పి పార్టీ తాలూకా ఇన్చార్జి కొయ్యల శ్రీనివాసులు ,అంగన్వాడి జిల్లా కార్యదర్శి ఎస్ పార్వతమ్మ, ఆశా వర్కర్ల యూనియన్ జిల్లా నాయకురాలు రజిత, మహిళా సంఘం జిల్లా నాయకురాలు సైదమ్మ, ఐఎన్టీయూసీ తాలూకా అధ్యక్షుడు మహబూబ్ అలీ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నరసయ్య యాదవ్, యూత్ కాంగ్రెస్ నాయకులు అజయ్, కాంగ్రెస్ పార్టీ మాజీ ఎంపీపీ రామనాథం, కాంగ్రెస్ పార్టీ అమ్రాబాద్ రాష్ట్ర నాయకులు మల్లికార్జున్, గ్రామపంచాయతీ కార్మికుల యూనియన్ మండల అధ్యక్షులు జీ. వేమయ్య గ్రామపంచాయతీ కార్మికులు గంగయ్య నాసరయ్య, శంకర్, మహిళా కార్మికులు ఈశ్వరమ్మ, పద్మమ్మ, చంద్రమ్మ, లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు .

ఉద్యోగ భద్రత కల్పించాలి : సీఐటీయూ



కందనూలు : తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా పరిషత్ మండల పరిషత్ స్కూల్లో పనిచేస్తున్న స్వీపర్లు దుర్భరమైన జీవితాలు గడుపుతున్నారని వారికి వెంటనే ఉద్యోగ భద్రత కల్పించాలని వేతనాలు పెంచాలని తెలంగాణ స్కూలు స్వీపర్ల సంఘం సిఐటియు ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి అనంతరం జిల్లా పరిషత్ సీఈవో ఉషారాణికారికి వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీనివాసులు మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా 160 మంది స్కూల్ స్వీపర్లు కేవలం 1623 అతి తక్కువ వేతనంతో జీవి స్తున్నారని దీని మూలంగా ఆర్థికంగా చితికిపోయి స్కూలు స్వీపర్లు తీవ్రంగా నష్టపోతున్నారని ఆయన అన్నారు ఉదయం పాఠశాల ప్రారంభం మొదలు పాఠశాల పరిసరాలను శుభ్రంగా ఉంచుతూ స్కూల్ పిల్లలను అదేవిధంగా ఉపాధ్యాయులను ఆరోగ్య కరంగా ఉంచుతున్న స్వీపర్ల పట్ల ప్రభుత్వ యొక్క నిర్లక్ష్యం సరికాదని ఆయన అన్నారు. ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ప్రభుత్వ స్కూల్ స్వీపర్ల కు వెంటనే ఉద్యోగ భద్రత కల్పించాలని పెన్షన్స్ సౌకర్యం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షులు యాదగిరి గౌడ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటయ్య గౌడ్ కోశాధికారి నరసింహ బాలస్వామి ఉపాధ్యక్షులు నరసింహ సలీం సహాయ కార్యదర్శి రామేశ్వరమ్మ పద్మ అలివేల అర్జున్ మామదల్లి రామస్వామి నారాయణ గౌడ్ నారాయణ నిరంజన్ పుల్లయ్య జయమ్మ నారాయణ ఈశ్వరమ్మ పాల్గొన్నారు

వంగూరు : స్వీపర్ల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం అయ్యిందని సీఐటీయూ నాయకులు బండపల్లి శివరాములు అన్నారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 26 రోజులు సమ్మెలో పాల్గొన్న స్వీపర్ల సమస్యలపై స్పందించడంలో ఎవరు ముందుకు రాలేదని, స్వీపర్లు విధులకు వెళ్లకపోవడంతో విద్యార్థులచే ఉడిపీయడం ప్రభుత్వ బాలుర పాఠశాలలో జరుగుతుంది.పనిచేస్తున్న పాఠశాల సఫాయి కర్మచారులు, స్వీపర్లు తమకు 1623 రూపాయలు నెలకు వేతనం చెల్లించడం, కొంతమందికి 4వేల రూపాయలు వేతనం చెల్లించడం సహజ న్యాయానికి విరుద్ధమైన అంశమని ఈ విషయమై అసెంబ్లీ సమావేశాల సందర్భంగా మంత్రుల దృష్టికి ప్రజా ప్రతినిధుల దృష్టికి తీసుకువెళ్లిన ఫలితం లేకపోయిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

దహన సంస్కారాలకు ఎమ్మెల్యే ఆర్థిక సహాయం

నవతెలంగాణ - తిమ్మాజీపేట

మండలంలోని బుద్ధ సముద్రం గ్రామానికి చెందిన వడ్ల పాండు మంగళవారం అనారోగ్యంతో మృతి చెందాడు . దహన సంస్కారాలు చేయలేని పరిస్థితి ఉండడంతో విషయం నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా దహన సంస్కారాల నిమిత్తం రూ.10 వేలు పంపించారు. వీటిని ఎంపీపీ రవీంద్రనాథ్ రెడ్డి క్లస్టర్ ఇంచార్జి పి స్వామిలు మృతి చెందిన కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాణెమ్మ, ఎంపీటీసీ బాలయ్య, గ్రామ కమిటీ అధ్యక్షులు బాలరాజ్ ,బీఆర్ఎస్ పార్టీ నాయకులు శివలింగం మోహన్ ,ఈశ్వరయ్య ,మల్లేష్ , ఈశ్వర్ తదితరులు ఉన్నారు.

ముక్కిడిగుండంకి రెగ్యూలర్‌గా బస్సులను నడపాలి



నవతెలంగాణ -కొల్లాపూర్ రూరల్

కొల్లాపూర్ మండలం ముక్కిడి గుండం గ్రామానికి రెగ్యులర్గా బస్సు సౌకర్యం కల్పించాలని బుధవారం ముక్కిడిగుండం గ్రామం బస్టాండ్ చౌరస్తాలో నిరసన చేశారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) పార్టీ ముక్కుడిగుండం గ్రామ శాఖ కార్యదర్శి బి బాలపీర్ మాట్లాడుతూ ముక్కిడి గుండం గ్రామానికి గతంలో రెగ్యులర్గా బస్సులు వచ్చే విన్నారు కొల్లాపూర్‌లో డిపో ఏర్పడినాక ఈ గ్రామానికి బస్సులు రాకుండా ప్రజలకు ఇబ్బంది కలిగిస్తున్నారు. గతం లాగానే రెగ్యులర్గా బస్సులను నడపాలన్నారు. బస్సులు రాకపోవడం వల్ల ప్రైవేటు వాహనాలలో ప్రయాణించడం సందర్భంగా అనేక సందర్భాలలో ప్రమాదాలు జరిగి ప్రాణాలు పోయిన సందర్భాలలో ఉన్నాయన్నారు. అత్యవసర పరిస్థితుల్లో హాస్పిటల్స్ కు ఇతర ప్రాంతాలకు వెళ్లాలన్న సౌకర్యం లేక అనేక ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. కాబట్టి ముక్కిడి గుండం గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు కార్యక్రమంలో నాయకులు చంద్రు, జాను, అమరగిరి రాముడు, గౌడు, సారాయి రాముడు మల్లేష్ సతీష తదితరులు పాల్గొన్నారు.

ఎస్టిబెస్ట్ అవైలబుల్ సీట్లను మంజూరు చేయాలి

నవతెలంగాణ- కందనూలు

బిఎస్ఎఫ్ ఆధ్వర్యంలో గిరిజన అభివృద్ధి శాఖ జూనియర్ అసిస్టెంట్ శంకర్ కు బుధవారం వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా బహుజన విద్యార్థి సమైక్య జిల్లా అధ్యక్షుడు కే రామకృష్ణ మాట్లాడుతూ గత పది రోజుల కింద ఎస్టి బెస్ట్ అవైలబుల్ సీట్లను నోటిఫికేషన్ ఇవ్వడం జరిగింది. ఇప్పటికే పాఠశాలలు ప్రారంభమై నెలరోజులు దాటుతున్న ఎస్టీ బెస్ట్ అవైలబుల్ సీట్లను అలాట్మెంట్ చేయకపోవడం చాలా బాధాకరమన్నారు. చాలామంది విద్యార్థులు బెస్ట్ అవైలబుల్ సీట్ల కోసం ఎదురు చూస్తున్నారన్నారు. అనంతరం జూనియర్ అసిస్టెంట్ శంకర్, మరియు సూపరిండెంట్ మాట్లాడుతూ వెంటనే సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో బిఎస్ఎఫ్ నాయకులు సురేష్ భీమ్, బాలరాజ్, నరేష్, ప్రభాకర్, వెంకటేష్ పాల్గొన్నారు.

వృద్ధులకు ఉచిత సంచార వైద్య సేవలు ప్రారంభం

నవతెలంగాణ- తెలకపల్లి

మండలంలోని వృద్ధులకు రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఉచిత సంచార వైద్య సేవలు ప్రారంభమైనట్లు తెలకపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సంధ్య తెలిపారు. బుధవారం మండల పరిధిలోని దాసుపల్లి గ్రామంలో ఈ వైద్య సేవలను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామంలోని 80 మంది వృద్ధులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ సంధ్య మాట్లాడుతూ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ ఉచిత సంచార వైద్య సేవల వల్ల వృద్ధులకు ఎంతో మేలు కలుగుతుందని వారి వద్దకే వచ్చి వైద్యం అందించడం వల్ల వారికి ఆరోగ్య సమస్యలు తీరుతాయని అన్నారు మండలంలోని ప్రతి గ్రామంలో ఈ వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని వారు ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్, సి ఎల్ ఆర్ విద్యాసంస్థ కరస్పాండెంట్ వి రాజ మహేందర్ రెడ్డి, మాజీ నీటి సంఘం అధ్యక్షులు జి రాజేందర్ రెడ్డి, రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా వైస్ చైర్మన్ శ్రీధర్, కార్యదర్శి సి రమేష్ రెడ్డి, సంచార వైద్యులు, సిబ్బంది, వృద్ధులు, స్థానిక పీహెచ్సీ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్థిక సహయం అందజేత

నవతెలంగాణ - కొల్లాపూర్ రూరల్

కొల్లాపూర్ మండల, యన్మన్ బెట్ల గ్రామం లో కోళ్ల బాలచందర్ గారి సతీమణి. ఇటీవల ప్రమాదవశాత్తు కాలు ఫ్రాక్చర్ అయినందున బుధవారం ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి గారి ఆదేశాల మేరకు వారి కుటుంబానికి తన వంతు సాయంగా రూ. 2 వేలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హర్ష అన్ యువసేన నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ

నవతెలంగాణ కందనూలు

నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం ను స్థానిక ప్రభుత్వ బాలుర పాఠశాల నాగర్ కర్నూల్ నందు జిల్లా కలెక్టర్ ఉదయ్ కుమార్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సుధాకర్ లాల్ పాఠశాల విద్యార్థులకు ఆల్బెండజోల్ 400 ఎంజి మాత్రలను వేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మొత్తం 2,07,3836 మంది 1 సంవత్సరం నుండి 19 సంవత్సరాల వయసు గల పాఠశాల కళాశాల విద్యార్థులు అనగా ప్రభుత్వ ప్రైవేటు విద్యార్థులు ఉన్నారని తెలిపారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా తెలిపారు.

నవీన్ నికోలస్ కలిసిన ఉపాధ్యాయ ఉద్యోగ సంఘం బాధ్యులు

నవతెలంగాణ - అచ్చంపేట రూరల్



తెలంగాణ సాంఘిక సంక్షేమ, గిరిజన సంక్షేమ గురుకులాల విద్యాలయాల సంస్థ కార్యదర్శి బుధవారం నాడు నవీన్ నికోలస్ పదవీ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల ఉపాధ్యాయ ఉద్యోగ సంఘం పక్షాన సంఘ అధ్యక్షులు బాలరాజు, సహ అధ్యక్షులు గంగాపురం శ్రీనివాసులు , కార్యదర్శి దయాకర్ సంస్థ కార్యదర్శి నవీన్ నికోలస్ గారికి పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుల, ఉద్యోగుల దీర్ఘ కాలిక అపరిష్కృత సమస్యలను పరిశ్కరించాలని సంఘ ప్రతినిధులు కోరారు. సంస్థ ఉన్నతికి అందరం కలిసి పనిచేయాలని కార్యదర్శి సూచిస్తూ అన్నీ సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇవ్వడం జరిగిందని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల ఉపాధ్యాయ , ఉద్యోగ సంఘం సహ అధ్యక్షులు గంగాపురం శ్రీనివాసులు తెలిపారు.

నేడు జాతీయ నులిపురుగుల దినోత్సవం

నవతెలంగాణ- బిజినేపల్లి

జులై. నవతెలంగాణ జాతీయ నులిపురుగుల దినోత్సవాన్ని పునస్కరించుకొని ఇది తొమ్మిదవ రౌండ్ బిజినపల్లి మండలం పాలెం గ్రామంలోని అన్ని ప్రభుత్వ ప్రైవేటు అంగన్వాడి మరియు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రధానోపాధ్యాయులు మరియు జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గారికి జాతీయ నులిపురుగుల దినోత్సవం గురించి వివరించడం జరిగింది ఈరోజు జాతీయ నులిపురుగుల దినోత్సవం సందర్భంగా మధ్యాహ్నం భోజనం తర్వాత అన్ని స్కూల్లో కళాశాలలో సామూహికంగా ఆల్బెండజోల్ మాత్రలు వేశారు. కార్యక్రమంలో అందరూ భాగస్వాములై నులిపురుగుల రహిత రాష్ట్రంగా చేయాలని కోరారు.

పేదలకు అండగా సీఎం సహాయనిధి

- ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి



జోగులాంబ గద్వాల : పేదలకు అండగా సీఎం సహాయనిధి అని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి అన్నారు. బుధ వారం గద్వాల జిల్లా కేంద్రం లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గట్టు మండలంలోని వివిధ గ్రామా ల్లో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి లబ్ధిదా రులకు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథా లయ చైర్మన్ జంబు రామన్ గౌడ్, ఎంపీపీ విజయ్,పీఏసీఎస్ చైర్మన్ వెంక టేష్, మండల అధ్య క్షుడు రామకృష్ణ రెడ్డి, సర్పంచులు సంఘం మం డల అధ్యక్షుడు హనుమంతు నాయుడు, జెడ్పీ, మండల కోఆప్షన్ మెంబర్లు, వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు, సింగిల్ విండో డైరెక్టర్లు, యూత్ మం డల అధ్యక్షుడు సంతోష్, బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆగస్టు 4న కార్మిక గర్జన

- ఐఎఫ్ టీయూ జిల్లా కోశాధికారి జమ్మిచేడు కార్తీక్



గట్టు/ మల్దకల్ : ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో కార్మిక సమస్యల సాధనకు ఆగస్టు 4న హైదరాబాదులో నిర్వహించే కార్మిక గర్జనను జయప్రదం చేయాలని ఐఎఫ్‌టీయూ జిల్లా కోశాధికారి జమ్మిచేడు కార్తీక్ కోరారు. బుధవారం గట్టు మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాల యంలో ,మల్దకల్ మండలం మణుగూరు ఏరియాలోని సింగరేణి డిపార్టె ంట్లలో గర్జన కు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు.అనంతరం కార్మి కులనుద్దేశించి ఆయన మాట్లాడారు. ఆయా కార్యక్రమాల్లో నాగరాజు ,బజ రమ్మ, తాయ మ్మ, నాగేం ద్రమ్మ, మాణిక్యమ్మ, భీమేష్, వీరేష్, వెంకన్న , హను మంతు, శాంతి రాజు, భీమన్న, శాంతన్న ,పాపన్న, కృష్ణ, పద్మమ్మ , శారద , సుబ్బమ్మ, తాయమ్మ, మాణిక్యమ్మ, మార్తమ్మ, జయలక్ష్మి , వీరన్న , నాగన్న , ఖాజా , భాష , నర్సిములు తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల అర్ధనగ్న ప్రదర్శన



అలంపూర్ : రాష్ట్ర వ్యాప్తంగా చేస్తున్న గ్రామ పంచాయతీ కార్మికుల నిరవధిక సమ్మెలో భాగంగా బుధవారం అలంపూర్ మండల కేంద్రంలో ఎంపీడీఓ కార్యాలయం ముందు గ్రామ పంచాయతీ కార్మికులు అర్ధనగ్నంగా మోకాళ్ల మీద కూర్చొని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి బీ. నరసింహ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికులు గత 13 రోజులుగా తమ సమస్యలు పరిష్కరించాలని నిరవధిక సమ్మె చేస్తున్నారని పేర్కొన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యేలు, ఎంపీల జీతాలు పెంచుతున్న ప్రభుత్వానికి కార్మికుల జీతం పెంచడం లేదని విమర్శించారు. డిమాండ్లు నెరవేర్చే వరకు సమ్మె కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కార్మికులు జీపీ మండల అధ్యక్షుడు లాలన్న, శివానందు, అఖిల్, మద్దిలేటి, ఏజెంద్రా, సునీల్ గిడ్డమ్మదాసు తదితరులు పాల్గొన్నారు.

ఇథనాల్ కంపెనీని రద్దు చేయాలి



మరికల్ : చిత్తనూర్ ఇథనాల్ వ్యతిరేక పోరాట కమిటీ ఆధ్వర్యంలో మండలంలోని ఎగ్లెస్పూర్ గేట్ వద్ద చేపట్టిన నిరవధిక రిలే ధర్నాలు బుధవారం నాటికి 19వ రోజుకు చేరాయి. ఈ సందర్భంగా ఎక్లాస్పూర్ రైతు మండలి నాయకులు రామచంద్రయ్య మాట్లాడుతూ ఇథనాల్ కంపెనీని రద్దు చేయాలని సంవత్సరంకు పైగా పోరాటం నడుస్తుంటే తమ ఓట్లతో గెలిచిన స్థానిక ప్రజా ప్రతినిధులు,ఎమ్మెల్యేలు తమ బాధలను, ఆవేదనలను పట్టించు కోకుండా కంపెనీ యాజమాన్యం వైపు నిలబడడం ప్రజలను అవమా నించడమేనని తెలిపారు. ఈ కార్యక్రమంలో చంద్రమ్మ , పీ. మురళి, మధు, నర్సింహులు, వెంకటయ్య , నరసింహ తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్ల ఆవిష్కరణ



ధరూర్ : ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో జరిగే దళిత జర్న లిస్టుల సభ కరపత్రా లను బుధవారం పాగు ంట లక్ష్మీ వెంక టేశ్వర ఆలయ కమిటీ చైర్మన్ వెంకట్రామిరెడ్డి చేతుల మీదుగా జర్నలిస్టులు కే.జగన్, ఎస్. తిరుమలేష్ లు కలిసి ఆయన నివాసం వద్ద విడుదల చేశారు. ఈ సంద ర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ మాట్లాడుతూ సమాజ అభివృద్ధిలో భాగంగా ప్రభుత్వాలకు ప్రజలకు వారధి జర్నలిస్టులు అని అన్నారు. సమాజంలో జర్నలిస్టుల కృషి వెలకట్టలేనిదని అన్నారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో జరిగే దళిత జర్నలిస్టుల సభ విజయవంతం కావాలని ఆకాంక్షించారు. సభ విజయవంతం అయ్యేందుకు తనవంతు సహకరిస్తానని తెలిపారు. నాగర్ దొడ్డి గ్రామ బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక

జోగులాంబ గద్వాల : జోగులాంబ గద్వాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పటేల్ ప్రభాకర్ రెడ్డి పుట్టినరోజు వేడుకల్లో జిల్లాలో పలు గ్రామాల నుంచి బుధవారం కాంగ్రెస్ పార్టీలో భారీగా కార్యకర్తలు చేరారు. జిల్లాలోని గుర్రం గడ్డ, లతిపురం,బసల చెరువు, బీరెల్లి, గ్రామాల నుంచి 100 మంది, రాఘవేంద్ర కాలనీ, గంట వీధి నుంచి 10 మంది, తాటికుంట, నేతోనిపల్లి, చిన్నతండా, పెద్ద తండా, మల్దకల్, ఇట్లాపురం, పాలవయ్, అమరవాయి, గ్రామాల నుంచి 250 మంది కాంగ్రెస్ కండువాలు కప్పుకొని కాంగ్రెస్ పార్టీలో చేరారు. అధికార పార్టీ నాయకుల దుర్మార్గపు, నీతి మాలిన రాజకీయాల పట్ల విసుగు చెందిన ప్రజలు కాంగ్రెస్ వైపు మొగ్గు చూపుతున్నారు. రోజు రోజుకు ప్రజల్లో కాంగ్రెస్ పార్టీ పట్ల ఆదరణ పెరగడం గద్వాల్ గడ్డ మీద కాంగ్రెస్ జెండా ఎగారడానికి సంకేతంగా మారిందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జిల్లా అధ్యక్షుడికి జన్మదిన శుభాకాంక్షలు

గట్టు : జాతీయ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పటేల్ ప్రభాకర్ రెడ్డి ని కాంగ్రెస్ పార్టీ వర్కర్ కమిటీ జోగులాంబ గద్వాల జిల్లా అధ్యక్షులు తుమ్మల పల్లి రవి నాయుడు బుధవారం ఆయన నివాసంలో కలిసి జన్మదిన శుభా కాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన చేతుల మీదుగా కేక్ కటింగ్ చేయించారు. ఈ కార్యక్రమంలో రవికుమార్, రాఘవేంద్రరెడ్డి, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : ఎస్ఐ

గట్టు : గత మూడు రోజులుగా మండలంలో కురుస్తున్న వర్షాలతో ప్రజ లు కురుస్తున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ప్రయాణ సమ యంలో జాగ్రత్తలు వహించాలని ఎస్సై నందికర్ పిలుపు నిచ్చారు. బుధ వారం తన కార్యాలయం నుంచి ఎస్సై మాట్లాడుతూ వాహనదారులు, రైతు లు, ప్రయాణికులు నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని అన్నారు.ప్రత్యేక సేవలం దించేందుకు పోలీస్ అధికారులు, సిబ్బంది అప్రమత్తం చేసి అందుబా టులో ఉంటారని ఆపత్కాలంలో ప్రజలు 100 నెంబర్‌కు ఫోన్ చేయాలని పేర్కొ న్నారు. వర్షాలతో రోడ్లు ఇబ్బందికరంగా మారుతాయని,వాహనదారులు ప్రమాదాలకు లోనుకాకుండా గమ్య స్థానాలను చేరుకోవాలని ఆకాంక్షించారు. శాంతిభద్రతల పరిరక్షణలో పోలీస్ శాఖ ఎప్పుడు ముందుంటుందన్నారు.

ధరలను అదుపు చేయడంలో విఫలం

- ఐద్వా జిల్లా కార్యదర్శి నర్మద



జోగులాంబ గద్వాల : కూరగాయల ధరలను అదుపు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) గద్వాల జిల్లా కార్యదర్శి ఏ. నర్మద విమర్శించారు. బుధవారం గద్వాల జిల్లా కేంద్రంలో అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) ఆధ్వర్యంలో కూరగాయలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ టమాటా కిలో ధర రూ.140లు, కూరగాయలు కిలో ధర రూ.80 నుంచి 100ల వరకు పలుకుతున్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఎన్నికలప్పుడు ఒక మాట ఎన్నికల తర్వాత తన మాట అన్న చందంగా ప్రజాప్రతినిధులు వ్యవహరిస్తున్నారని అన్నారు. పెరిగిన కూరగాయల ధరలతో పేద, మధ్యతరగతి ప్రజలు కొని, తినలేని పరిస్థితులు దాపురించాయని అన్నారు. ఇప్పటికైన వెంటనే పెరిగిన ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో జయమ్మ , లక్ష్మి, వెంకటమ్మ మనోరమ్మ , సత్యమ్మ, రేవతి, నర్సమ్మ తదితరులు పాల్గొన్నారు.

పకడ్బందీగా ప్రణాళికను అమలు చేయాలి : కలెక్టర్

నారాయణపేటటౌన్ : 45 రోజుల ప్రత్యేక కార్యచరణ ప్రణాళికను పకడ్బందీగా అమలు చేయాలని కలెక్టర్ కోయ శ్రీ హర్ష అధికారులకు ఆదేశించారు.బుధవారం కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లాలోని మండల ఎఫ్ ఎల్ఎన్ నోడల్ అధికారులు,మెంటరింగ్ డీఆర్పీలు,జిల్లా విద్యాశాఖ సెక్టోరల్ అధికారులతో వెలుగు అభ్యాసమిత్ర కార్యక్రమాలను సమీక్షించారు. జులై 10 నుంచి జిల్లాలోని 2వ తరగతి నుంచి 7వ తరగతి వరకు విద్యార్థులందరికీ అమలు పరుస్తున్న వెలుగు అభ్యాసమిత్ర కార్యక్రమాన్ని ఉపాధ్యాయులు అందరూ ప్రణాళిక బద్ధంగా బోధన చేస్తూ విద్యార్థులకు ఇచ్చిన అభ్యాస మిత్ర వర్కు బుక్స్‌లను సమయానికి పూర్తి చేయించాలని అన్నారు. ఉపాధ్యాయులు మొదటి 45 ఐదు నిమిషాలు ప్రణాళిక పద్ధతిలో బోధన, తర్వాత 45 నిమిషాలు వర్క్ బుక్‌ల సాధనను చిత్తశుద్ధితో చేయాలని పేర్కొన్నారు. మొదటి 45 నిమిషాల తరగతిగది బోధనలో మరియు వర్క్‌బుక్‌ల వినియోగంలో ఎదురవుతున్న సవాళ్లను సంబంధిత నోడల అధికారులు పూర్తి 90 నిమిషాలు తరగతిని పరిశీలించాకే తగు సహాయక సూచనలు ఇవ్వాలని, రోజు తప్పనిసరిగా రెండు పాఠశాలలు సందర్శించాలన్నారు. జిల్లాలోని రెండు, మూడో తరగతులకు లెవెల్-1, 4 5 తరగతి వరకు లెవెల్ -2, ఆరు ఏడు తరగతులకు లెవెల్ 3 వర్క్ పుస్తకాలు ఇవ్వడం జరిగిందన్నారు. జిల్లాస్థాయిలో అమలుచేస్తున్న వెలుగు అభ్యాసమిత్రను ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధతో అమలు పర్చాలన్నారు. టీచర్ హ్యాండ్ అవుట్ వాడకుండా కేవలం వర్క్ బుక్ నే బోధిస్తున్నట్టు సంబంధిత నోడల్ అధికారులు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. వర్క్ బుక్‌ను విద్యార్థి స్వతహాగా పూర్తిచేసేలా సీ గ్రేడ్ విద్యార్థుల పట్ల ఉపాధ్యాయులు శ్రద్ధ వహించాలని, రోజు వాట్సాప్ ద్వారా పంపే సబ్జెక్టు వారీ సూచనలు తప్పనిసరిగా పాటిస్తూ వెలుగు కార్యక్రమాన్ని అమలుపరచాలని సూచిం చారు. జిల్లా వ్యాప్తంగా రెండవ తరగతి నుంచి ఏడవ తరగతుల విద్యార్థులందరికీ వర్కు బుక్కులు, (తెలుగు, ఆంగ్లం, గణితం లలో) అలాగే రాసుకునేందుకు రెండు నోటు పుస్తకాలు ప్రత్యేకంగా అందిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఏఎంఓ విద్యాసాగర్, సెక్టోరల్ అధికారులు నాగార్జున రెడ్డి, పద్మ నళిని, ఎంఈఓలు, మండల ఎఫ్ ఎల్ ఎన్ నోడల్ అధికారులు, డీఆర్పీలు పాల్గొన్నారు.



ఓటర్లుగా నమోదు చేసుకోండి

- కలెక్టర్ వల్లూరు క్రాంతి



జోగులాంబ గద్వాల : 18ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటర్ జాబితాలో తప్పనిసరిగా పేర్లు నమోదు చేసుకోవాలని, ఎలాంటి తప్పులు లేని ఓటరు జాబితా తయారు చేయాలనీ, శిక్షణా కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని, ఎన్నికల విధుల పట్ల పూర్తి అవగాహన కలిగి, సమర్థవంతంగా విధులు నిర్వర్తించాలని కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. బుధవారం ఐ డీ ఓ సీ సమావేశపు హాల్‌లో జిల్లా స్థాయి మాస్టర్ శిక్షకులచే, నియోజకవర్గ స్థాయి మాస్టర్ శిక్షకులకు ఏర్పాటు చేసిన బూత్ స్థాయి అధికారులు, ఫోటో ఎలక్టోరల్ రోల్ 2 వ స్పెషల్ సమ్మరి రివిజన్-2023పై శిక్షణ, అవగాహన కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని మాట్లాడారు. రానున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని సమర్థవంతమైన, స్పష్టమైన ఎలక్టోరల్ రోల్ ను తయారు చేయాలని, ఈ నెల 27 లోపల పెండింగ్లో ఉన్న ఫామ్స్‌ను పూర్తి చేయాలన్నారు. బూత్ స్థాయి అధికారులు గరుడ యాప్‌ను ఉపయోగించే విధంగా చూడాలన్నారు. ప్రతిసారి చేసే సమ్మరి రివిజన్‌లో లోటుపాట్లు సరిదిద్దుకొని ఏ దశలోను తప్పిదాలకు తావులేకుండా ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. పోలింగ్ స్టేషన్లను సందర్శించి అన్ని సౌకర్యాలు ఉన్నాయా.. లేదా చూసుకోవాలని సూచించారు. పొలిటికల్ పార్టీ కార్యాలయాలకు 2 కి.మీ. దూరంలో, ఓటర్లకు సమీపంగా పోలింగ్ కేంద్రాలు ఉండేలా జాగ్రత్త వహించాలన్నారు. చనిపోయిన ఓటర్ల విషయంలో ఖచ్చితంగా మరణ ధ్రువపత్రాన్ని పొంది, కుటుంబ సభ్యుల ద్వారా వాకబు చేసిన తరువాతే ఓటరు జాబితా నుంచి వివరాలను తొలగించాలన్నారు. అనాథలు, ఒంటరి, కూలీ కొసం ఊరురూ తిరిగే వారి వివరాలను కూడా సేకరించి వారి స్థిర చిరునామా ఆధారంగా ఓటరుగా నమోదు చేయాలన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరిని ఓటరుగా నమోదు చేయాలని, పోలింగ్ కేంద్రం పరిధిలో ఓటరుగా ఉన్న ప్రతి ఒక్కరి ఫోటో, వివరాలు సరిగా ఉండాలన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద వికలాంగులు, వృద్ధుల కొరకు ర్యాంపులతో పాటు ఇతర మౌళిక సదుపాయాలను ఏర్పాటు చేయాలన్నారు. ఒక కుటుంబం ఒకే ఇంటిలో ఉండే వారందరూ ఒకే పోలింగ్ స్టేషన్ లో ఓట్లు ఉండేటట్లు జాబితా తయారు చేయాలన్నారు. ఈ సందర్భంగా ఎన్నికల ప్రక్రియపై, బూత్ స్థాయి అధికారుల విధులు, బాధ్యతలు, ఫోటో ఎలక్టోరల్ రోల్స్ 2వ ఎస్ఎస్ఆర్-2023 పై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అపుర్వ్ చౌహాన్ , శిక్షకులు నరేష్, తిమ్మారెడ్డి, సూపరింటెండెంట్ వరలక్ష్మి , తహసీల్దార్లు, డిప్యూటీ తహసీల్దార్లు , డేటా ఎంట్రీ ఆపరేటర్లు , అధికారులు పాల్గొన్నారు.

సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- ఉట్కూర్ ఎస్ ఐ (.2) ఎంఏ అజీజుల్ల



ఊట్కూర్ : సైబర్ నేరల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఉట్కూరు ఎస్సై(2) ఎంఏ అజీజుల అన్నారు. బుధవారం మండలలోని బిజ్వార్ గ్రామంలోని ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పోలీసు కళాబృందం ఆధ్వర్యంలో బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, సైబర్ నేరాలు, సెల్ఫోన్ అతిగా వినియోగించడం వల్ల ఏర్పడే అనార్థాలు, రోడ్డు భద్రతా నియమాలు, సమయపాలన, అమ్మాయిలు, మహిళలపై వేధింపులు, లీడర్షిప్ లక్షణాలు, గోల్ సెట్టింగ్, చదువుపై శ్రద్ధ, అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని తదితర విషయాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ఉద్దేశించి ఎస్ఐ(2) మాట్లాడుతూ విద్యార్థులు అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, కొత్త వ్యక్తులను నమ్మరాదన్నారు. ఎలాంటి వస్తువులు ఇచ్చిన తీసుకోరాదని ఎవరికైనా అయిన అనుమానం ఉంటే వెంటనే పోలీసు వారికి సమాచారం ఇవ్వాలని సూచించారు. తోటి మిత్రులకు ఇరుగు పొరుగు వారికి సైబర్ నేరాలపై అవగాహన కల్పించాలని విద్యార్థులకు సూచించారు. ఎవరైనా సైబర్ నేరాలకు గురైనట్లయితే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1930, డయల్ 100 ఫోన్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాబృందం సభ్యులు మాటలు, పాటల రూపంలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కళాబృందం సభ్యులు సురేందర్ గౌడ్, శేఖర్, లింగన్న, సోషల్ వర్కర్ అజమ్మ, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలపై ఉద్యమిద్దాం

- జిల్లా కార్యదర్శి చెన్నయ్య

కోస్గి : రాష్ట్రంలో అనేక సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న ఉపాధ్యాయ విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలే శరణ్యమని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా కార్యదర్శి చెన్నయ్య అన్నారు. బుధవారం గుండుమల్ మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల తో పాటు, మోడల్ స్కూల్లో రాష్ట్ర శాఖ పిలుపుమేరకు దశల వారి పోరాటంలో భాగంగా జులై 18 నుంచి 22 వరకు సంతకాల సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన స్ఫూర్తితో సమస్యలపై పోరాటానికి ఉపాధ్యాయులు చేయూత నివ్వాలన్నారు. ఉపాధ్యాయులు ముక్తకంఠంతో పోరాటం చేస్తే సమస్యలు తప్ప కుండా పరిష్కారం అవుతాయని సూచించారు. సమస్యల సాధనకు ఇదే అసలైన సమయమని ఉపాధ్యాయు లందరూ ఉద్యమంలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఇప్పుడు కాకపోతే సమస్యలు ఇంకెప్పుడు పరిష్కారం కావన్నారు. సంతకాల సేకరణలో భాగంగా జిల్లాలోని అన్ని మండలాల్లో తపస్ నాయకులు ఉపాధ్యాయులను కలిసి వారు సమస్యలపై ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని ఖండిస్తూ ఉద్యమ జాగరణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో గౌరవఅధ్యక్షులు గిరిజ, అధ్యక్షులు రవీందర్ నాయక్, ప్రధాన అనంతయ్య, కార్యదర్శి భాను ప్రకాష్ కృష్ణయ్య, మనోహర్, ప్రశాంత్, రాజశేఖర్, వీరేంద్రబాబు, కేశవులు, రాకేష్, స్వర్ణలత, అంబిబాయ్, వనజ,ఉదయశ్రీ తదితరులు పాల్గొన్నారు.



మక్తల్ : నారాయణపేట జిల్లా మక్తల్ మున్సిపాలిటీలో తపస్ జిల్లా ఉపాధ్యక్షులు నాగార్జున, మండల గౌరవ అధ్యక్షులు భీంరెడ్డి, మక్తల్ మండల అధ్యక్షులు రవీందర్ ఆధ్వర్యంలో మండలంలోని అందరూ ఉపాధ్యాయులను కలిసి సమస్యలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు అనిల్ గౌడ్, రఘువీర్ నామాజీ, వెంకట వరలక్ష్మి, దత్తు రావు, మహిళా ఉపాధ్యక్షులు శిరీష,మండల ప్రధాన కార్యదర్శి రాకేష్,మండల సమన్వయకర్తలు నర్సిరెడ్డి ,వెంకట్ రాములు , కోశాధికారి రవీందర్ రెడ్డి ,కాంప్లెక్స్ కన్వీనర్ జగదీష్, సహకార్యదర్శులు రామాంజనేయులు, సురేష్, ప్రహల్లాద్, ఆంజనేయులు,రాముగౌడ్, రాజన్నవివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విత్తనాలు విత్తే పనుల్లో రైతులు

ఉండవల్లి : తుఫాన్ ప్రభావంతో కురుస్తున్న వర్షానికి పంట పొలాలు తేమగా మారడంతో రైతులు విత్తనాలు విత్తే పనుల్లో నిమగ్నమయ్యారు. గత రెండు రోజులుగా కురుస్తున్న ముసురు వర్షానికి రైతులు పత్తి విత్తనాలు నాటుకుంటున్నారు. గత సంవత్సరంలో వర్షాలు జూన్ నెలలో వర్షాలు కురియడంతో రైతులు ఎక్కువ శాతం పత్తి విత్తనాలపై ఆసక్తి చూయించారు. 2023 సంవత్సరంలో ఖరీఫ్ సాగుకు వర్షాలు సకాలంలో కురియకపోవడంతో ఆలస్యంగా రైతులు విత్తనాలు విత్తుకునే పరిస్థితి ఏర్పడింది. పత్తి విత్తనాల సాగు విస్తీర్ణం తగ్గే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని వ్యవసాయ అధికారులు వెల్లడించారు. ఖరీఫ్ సాగులో మొక్కజొన్న పంటపై రైతుల ఆసక్తి చూయిస్తున్నారు. తుఫాన్ ప్రభావంతో పంట పొలాలు తడిగా ఉండడంతో వాతావరణం అనుకూలించిన అనంతరం మొక్కజొన్నను విత్తుకోవడానికి రైతులు సిద్ధంగా ఉన్నారు. ఏదేమైనా తుఫాను ప్రభావం వల్ల రైతుల సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు.



కాంగ్రెస్ అధికారంలోకి రావాలి

- కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు వాకిటి శ్రీహరి



ఊట్కూర్ : అన్ని రంగాల ప్రజల్లో చిరునవ్వు చూడాలన్న కాంగ్రెస్ పార్టీ అధికారంలో రావాలని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు వాకిటి శ్రీహరి, టీపీసీసీ అధికార ప్రతినిధి గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేశం నాగరాజ్‌గౌడ్ ఆకాంక్షించారు. బుధవారం మండలంలోని అవుసలోనిపల్లిలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో యూత్ జోడో బూత్ జో డో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వారు హాజరై మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్ చేసిన అభివృద్ధి పనులు, రాబోయే తరాలకు కాంగ్రెస్ చేపట్టనున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ఇంటింటికీ తిరిగి వివరించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అయూబ్ ఖాన్ , పే ట జిల్లా ఇన్చార్జి రామ్ సింగ్ నాయక్ , మక్తల్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తులసిరాజ్, ఊట్కూర్ మండల అధ్యక్షులు విగ్నేశ్వర్‌రెడ్డి, మహిళా మండల అధ్యక్షులు నరసమ్మ , ఆత్మకూర్ కాం గ్రెస్ మండల మాజీ అధ్యక్షులు రహమతుల్లా , స్థానిక కాంగ్రెస్ సీని యర్ నాయకులు, కార్యకర్తలు , అభిమానులు పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

జోగులాంబ గద్వాల : జోగులాంబ గద్వాల జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అతిథి అధ్యాపకుల కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఇంటర్మీడియట్ జోగులాంబ గద్వాల జిల్లా విద్యాశాఖ అధికారి ఎం. హృదయరాజు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జోగులాంబ గద్వాల జిల్లాలోని ఎనిమిది ప్రభుత్వ జూనియర్ కళాశాలలకు గాను 40 పోస్టులు ఖాళీ ఉన్నాయని వాటికి పీజీ పూర్తి చేసి 50శాతం కంటే ఎక్కువ ఉన్నవారు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. కళాశాలల వారీగా ఖాళీ పోస్టుల వివరాలు ఈ విధంగా ఉన్నాయి.ప్రభుత్వ జూనియర్ కళాశాల గద్వాల ఖాళీ పోస్టులు ఇంగ్లీషు, హిందీ, కెమిస్ట్రీ, బోటనీ, ఎకనామిక్స్ అధ్యాపకులకు ఒక్కో పోస్టు, ఎం పీ హెచ్ డబ్ల్యూ 2 పోస్టులు ఉన్నాయి. ప్రభుత్వ బాలికల కళాశాల గద్వాలలో తెలుగు, కెమిస్ట్రీ , ఎకనామిక్స్‌లకు సంబంధించి ఒక్కో పోస్టు. ప్రభుత్వ జూనియర్ కళాశాల ధరూరులో బోటనీ, జువాలజీ, గణితం, ఫిజిక్స్, ఎకనామిక్స్, తెలుగు మొత్తం ఆరు పోస్టులు. ప్రభుత్వ జూనియర్ కళాశాల అలంపూర్‌లో గణితం, అర్థశాస్త్రం రెండు పోస్టులు, ప్రభుత్వ జూనియర్ కళాశాల గట్టులో తెలుగు, ఇంగ్లీషు, అర్థశాస్త్రం, సివిక్స్ , ఎంఎల్‌టీ, ఎంపీహెచ్‌డబ్ల్యూ మొత్తం ఆరు పోస్టులు. ప్రభుత్వ జూనియర్ కళాశాల మానవపాడులో గణితం, బోటనీ, జువాలజీ, ఫిజిక్స్, కెమిస్ట్రీ, ఎకనామిక్స్ అధ్యాపకుల పోస్టులు. ప్రభుత్వ జూనియర్ కళాశాల మల్దకల్‌లో తెలుగు, హిందీ, గణితం, బోటనీ, జువాలజీ , ఎకనామిక్స్, సివిక్స్ మొత్తం ఏడు పోస్టులు. ప్రభుత్వ కళాశాల ఐజలో తెలుగు, అర్థశాస్త్రం, కామర్స్ అధ్యాపకుల పోస్టులు ఖాళీగా ఉన్నట్లు తెలిపారు. జూలై 24వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని , దరఖాస్తులను డీఐఈఓ కార్యాలయం గద్వాలలో అందజేయాలని సూచించారు.

సీడ్‌పత్తి రైతులను ఆదుకోవాలి

- రాష్ట్ర కార్యదర్శి తీగల సాగర్



జోగులాంబ గద్వాల : ఎర్ర తెగులు సోకి నష్టపోయిన నడిగడ్డ ప్రాంత సీడ్ పత్తి రైతులను ఆదుకోవాలని, ఎకరాకు రూ.50 వేల నష్టపరిహారంతో పాటు ప్యాకెట్ ధర రూ.700లు చెల్లించి పంటలకు బీమా సౌకర్యం కల్పించాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి తీగల సాగర్ డిమాండ్ చేశారు. బుధవారం తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో జోగులాంబ గద్వాల జిల్లాలో ఎర్ర తెగులు సోకి పంటలు నష్టపోయిన సీడ్ పత్తి విత్తిన రైతులను ఆదుకోవాలని కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి కలెక్టర్‌కు పలుడిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి హాజరై మాట్లాడుతూ గద్వాల నడిగడ్డ ప్రాంతంలో గత 30 సంవత్సరాల నుంచి రైతులు సీడ్ పత్తి సాగు చేస్తున్నారని అన్నారు. ఈ సంవత్సరం జిల్లాలో వేల ఎకరాలలో ఎర్ర తెగులు సోకి పత్తిపంట నష్టం వాటిల్లిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం, కలెక్టర్ స్పందించి రైతులకు న్యాయం చేసే విధంగా సమగ్రమైన విచారణ చేసి కంపెనీలతో మాట్లాడి పరిహారం చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. లేనిచో రాష్ట్ర వ్యాప్తంగా రైతులతో ఐక్యంగా ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఏ వెంకటస్వామి, మహిళా సంఘం జిల్లా కార్యదర్శి ఏ. నర్మద రైతు సంఘం జిల్లా అధ్యక్షులు జీకే ఈదన్న , జిల్లా ఉపాధ్యక్షులు వీవీ నరసింహ , తిమ్మప్ప, శివన్న , మల్దకల్ రాజు రైతులు బుచ్చన్న సామేలు లింగరాజు తిమోతి ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బత్తలయ్య నాగప్ప తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలను అరికట్టాలి

- రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిటీ సభ్యులు ఏ.దేవయ్య



నారాయణపేట టౌన్ : బాల్య వివాహాలను అరికట్టాలని తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిటీ సభ్యులు ఏ.దేవయ్య అన్నారు. బుధవారం నారాయణపేట జిల్లా కేంద్రం లోని సింగారం చౌరస్తాలోని స్కిల్ డెవలప్మెంట్ సెంటర్‌లో బాలల హక్కుల పరిరక్షణ అంశాలపై ఓరియంటేషన్ కమ్ సెన్సిటిజషన్ ప్రోగ్రాం ఆన్ చైల్డ్ రైట్స్ పై సమీక్ష నిర్వహించారు.ఈ సమావేశానికి ఆయన హాజరై మాట్లాడుతూ నారాయణపేట జిల్లాలో ఎంతో మార్పు వచ్చిందన్నారు. కేసుల విషయంలో ఎంతో సెన్సిటివ్గా ఉండాలన్నారు. జిల్లాలోని 704 అంగన్వాడీ కేంద్రాలలో 50,276 మంది బాలబాలికల 25453మేల్ 24823ఫిమేల్ ఆరోగ్య పరిస్థితి పై ఎప్పటికప్పుడు పరీక్షలు నిర్వహించి నివేదికలు పంపుతున్నట్లు తెలిపారు. 3785మందికి ట్రీట్మెంట్ చేసి వాటిలో ఏడు ఆపరేషన్ కేసులు వచ్చాయని అన్నారు. నారాయణపేట జిల్లా నార్మల్ డెలివరీలలో మొదటి స్థానంలో ఉందని డీఎంహెచ్వో వివరించారు. ఈ సందర్భంగా టీ ఎస్ సీపీసీఆర్ కమిటీ సభ్యులు ఏ దేవయ్య, సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో కమిటీ సభ్యులు జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సెల్ ఫోన్లు రికవరీ..

మరికల్ : మరికల్ పోలీస్‌స్టేషన్‌లో గడ్డమీది రాములు తీలేరు గ్రామం, భాస్కర్ నాయక్ బుడ్డగాని తండా రెండు గ్రామాలకు చెందిన వ్యక్తులు తమ తమ సెల్ ఫోన్లను పోగొట్టుకున్నారు. మరికల్ పోలీసుల సహాయంతో సీఐఈఆర్ పోర్టల్‌లో అప్లై చేయగా మరికల్ పోలీసులు, ఐటీ కోర్ టీం సహా యంతో సెల్ ఫోన్లు రికవరీ చేశారు. బుధవారం మరికల్ ఎస్ఐ హరిప్రసాద్‌రెడ్డి బాధితులకు ఫోన్లను అప్పగించారు. బాధితులు రాములు , భాస్కర్‌నాయక్ ఎస్ఐకి, పోలీస్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.